మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 17-11-2025 | సంపుటి : 14 | సంచిక :161 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monday | 17-11-2025 | Volume :14 | Issue:161 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


## ఐ బొమ్మ రవి కేసు..

*వెలుగులోకి సంచలన విషయాలు..*




**హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే హైదరాబాద్) :** ఐ బొమ్మ ఇమ్మడి రవి కేసులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చా యి. కొన్ని వేల సినిమాలను హార్డ్ డిస్క్‌లో రవి భద్రపరిచినట్లు పోలీసులు గుర్తించారు. డిలీట్ అయినా సరే బ్యాకప్ లో వేల సినిమాలను హార్ట్ డిస్కుల్లో అతడు ఉంచినట్లు పోలీసులు కనుగొన్నారు. ఇమ్మడి రవి స్వస్థలం విశాఖ పట్నం కాగా.. అతడు ముంబైలో ఎంబీఏ పూర్తి చేసినట్లు విచారణలో వెల్లడైంది. ముస్లిం యువతిని రవి ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఆ తర్వాత కొన్ని రోజులకు భార్యతో విడిపోయాడు. 2018 నుంచి హైదరాబాద్ కూకట్ పల్లిలోని రెయిన్ బో విస్టాలో రవి నివాసం ఉంటున్నాడు. తొలుత ప్యామిలీతో ఉన్న అతడు.. ఆ తర్వాత ఒంటరిగా నివసిస్తున్నాడు. అయితే కమ్యూనిటీ వాసులు అడిగితే.. తాను సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నట్లు చెప్పేవాడని తెలుస్తోంది. ఓ బెట్టింగ్ యాప్, ఈఆర్ ఇన్ఫోటెక్‌లకు అతడు సీఈవోగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు రెయిన్‌బో విస్టా నుంచి ఇతర దేశాలకు ఐపీ అడ్రస్‌ను రవి మార్చుకుంటూ వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. బ్రిటన్‌లో ఏకంగా ఒక టీంను రవి నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని వేల సినిమాలను తన టీంతో కలిసి సర్వర్ల ద్వారా రవి హ్యాక్ చేస్తున్నట్లు పోలీసులు కనుగొన్నారు. గ్లోబల్ వ్యాప్తంగా పెద్ద నెట్ వర్క్‌ను ఇమ్మడి రవి నడిపిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

# అసైన్డ్ రైతుల్లో ఆందోళన





**హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే హైదరాబాద్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ఫోర్త్‌సిటీని నిర్మించాలని సంకల్పించింది. దీనికి సంబంధించి వచ్చే నెలలో కందుకూరు మండలంలోని మీరాఖాన్‌పేటలో గ్లోబల్ సమ్మిట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ సమ్మిట్‌కు వచ్చే పారిశ్రామికవేత్తలు సంస్థల ఏర్పాటుకు భూమి అడిగిన వెంటనే కేటాయించేందుకు వీలుగా.. భూమి కొరత లేకుండా ఉండటానికి వీలుగా ఈ భూ బ్యాంకును సిద్ధం చేస్తున్నారు.

తహసీల్దార్లు తమ మండలాల పరిధిలోని ప్రభుత్వ, అసైన్డ్, భూదాన్, సీలింగ్ భూములను రికార్డుల ద్వారా పరిశీలించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ప్రక్రియలో యాచారం, కందుకూరు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, మంచాల, కడ్తాల్, మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి వంటి కీలక మండలాలను ఎంచుకున్నారు. ఆయా మండలాల్లో 250 ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూములను, వాటి సర్వే నంబర్లను అధికారులు గుర్తిస్తున్నారు.

భూమి నాణ్యతను తెలుసుకోవడానికి అధికారులు గూగుల్ మ్యాప్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగిస్తున్నారు. గుర్తించిన భూములు చదునుగా ఉన్నాయా, గుట్టలు, రాళ్లు, రప్పలతో ఉన్నాయా, చెరువులు, కుంటలు ఏమైనా ఉన్నాయా, సాగుకు యోగ్యమైన ప్రాంతం ఎంత అనే వివరాలతో కూడిన సమగ్ర నివేదికను సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా యాచారం, మొండిగౌరెల్లి, చింతుల్ల, చింతపట్ల, నల్లవెల్లి వంటి గ్రామాల్లో వందలాది ఎకరాల అసైన్డ్, ప్రభుత్వ భూములు ఉన్నట్లు అధికారులు లెక్క తేల్చారు.

**అసైన్డ్ రైతుల్లో ఆందోళన..**

ఈ భూ బ్యాంకు తయారీ విషయంలో అధికార యంత్రాంగం చూపిస్తున్న వేగం ఆయా గ్రామాల అసైన్డ్ రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వం పేదలకు జీవనోపాధి కోసం పంపిణీ చేసిన అసైన్డ్ భూములను ఇప్పుడు పారిశ్రామిక అవసరాల పేరుతో తిరిగి తీసుకుంటే తాము బతికేదెలా అని వారు ప్రశ్నిస్తున్నారు. గతంలో తమ కుటుంబాలు కష్టపడి చదును చేసుకున్న భూములు ఇప్పుడు ఫ్యూచర్‌సిటీ కోసం సేకరించబడతాయేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## పదవుల పంపకానికి కొత్త ఫార్ములా

**నవంబర్ 16 (నమస్తే హైదరాబాద్) :** బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించింది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 89 సీట్లతో గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించింది. జేడీయూ 85 సీట్లు కైవసం చేసుకుంది. ఎల్‌జేపీ (రాం విలాస్) 19 సీట్లు దక్కించుకోగా.. ఇతరులు 9 సీట్లు గెలిచారు. దీంతో మొత్తంగా 202 సీట్లుతో సునాయాసంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఎన్డీయే కూటమికి అవకాశం లభించింది. అయితే తదుపరి బిహార్ సీఎం ఎవరు అవుతారని సర్వత్రా చర్చ జరిగింది. నీతీశ్ కుమార్ మళ్లీ ముఖ్యమంత్రిగా ఉంటారని కొందరు అంటే.. మరికొందరు ఈ సారి మార్పులు ఉండచ్చేమో అని అభిప్రాయపడ్డారు. అయితే అందరి నిరీక్షణకు తెరదించుతూ బిహార్ సీఎం అభ్యర్థిని ఎన్డీఏ కూటమి ఫైనలైజ్ చేసినట్లు సమాచారం. మళ్లీ నీతీశ్ కుమార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే ప్రభుత్వంలో బీజేపీ కీలకంగా మారనుందని సమాచారం.

నీతీశ్ కుమార్ సీఎంగా పట్నా మైదానంలో నవంబర్ 19 లేదా 20 తేదీలలో కొత్త ప్రభుత్వం కొలువు తీరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు

2లో



## సజ్జనార్‌ను కంగ్రాట్స్ చెప్పిన సీవీ ఆనంద్

**హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే హైదరాబాద్) :** సినీ పరిశ్రమకు భారీ నష్టాన్ని కలిగించిన హై-లెవల్ హెచ్‌డీ మూవీ పైరసీ కేసులో ప్రధాన నిందితుడు. ఐ బొమ్మ నిర్వహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేయడంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సాధించిన విజయాన్ని సీనియర్ ఐపీఎస్ అధికారి, నగర పోలీస్ మాజీ కమిషనర్ సీవీ ఆనంద్ ప్రశంసించారు. పోలీసులకే బహిరంగ సవాలు విసిరిన నిందితుడిని ఎట్టకేలకు పట్టుకోవడంపై ఆయన ట్విట్టర్ వేదికగా అభినందనలు తెలిపారు.

'దమ్ముంటే పట్టుకోండి నన్ను' అని పోలీసులను సవాల్ చేసిన వ్యక్తిని సైబర్ క్రైమ్ డీసీపీ కవిత నేతృత్వంలోని హైదరాబాద్ పోలీస్ బృందం అరెస్ట్ చేయడం అభినందనీయమన్నారు. డిజిటల్ కంపెనీల సర్వర్‌లను హ్యాక్ చేసి, సినిమా విడుదల కంటే ముందే ఒరిజినల్ హెచ్‌డీ కాపీలను వెబ్‌సైట్లలో విడుదల చేసి, సినీ పరిశ్రమకు భారీ





నష్టాన్ని కలిగించిన ఈ హై-లెవల్ పైరసీ కేసు వివరాలను గతంలో తాను ప్రెస్ మీట్ ద్వారా వెల్లడించినట్లు తెలిపారు.

'సైబర్ క్రైమ్ బృందం జూన్ 5 నుంచి రాత్రింబవళ్లు శ్రమించి విదేశాల్లో ఉన్న ఈ రవి మినహా మిగిలిన ముఖ్య నిందితులందరినీ అరెస్ట్ చేసింది. తాజాగా రవిని కూడా అరెస్టు చేశారు. పోలీసులకే సవాల్ విసిరిన రవిని అరెస్టు చేసినందుకు.. అద్భుతమైన పనితీరు కనబరిచిన డీసీపీ సైబర్ క్రైమ్ హైదరాబాద్, సిటీ పోలీస్, కమిషనర్ సజ్జనార్‌లకు నా శుభాకాంక్షలు' అని సీవీ ఆనంద్ ట్వీట్ చేశారు.

కాగా, నిందితుడు ఇమ్మడి రవి సినిమా విడుదల కాకముందే డిజిటల్ కంపెనీల సర్వర్లను హ్యాక్ చేసి, ఒరిజినల్ హెచ్‌డీ కాపీలను తమ ఐ

2లో

## బండి సంజయ్, కిషన్ రెడ్డికి ఎంపీ చామల ప్రశ్నలు

**హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే హైద రాబాద్) :** కేంద్రమంత్రి అనే హోదాను మర్చిపోయి మాట్లాడటం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు అలవాటుగా మారిపోయిందని కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. హిందువులంతా ఏ పార్టీలో ఉన్నా బీజేపీలో చేరాల్సిన పరిస్థితి వచ్చిందని బండి సంజయ్ అంటున్నారని.. ఇది దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర క్యాబినెట్ మంత్రి కిషన్ రెడ్డి ఎంపీగా ఉన్న సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ గల్లంతైందని.. అసెంబ్లీ ఎన్నికల కంటే, తాజా ఉప ఎన్నికలో బీజేపీకి ఓట్లు తగ్గాయని ఎంపీ ఎద్దేవా చేశారు. బీజేపీ లోపాయికారిగా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చిందా?.. దీనిపై బండి సంజయ్



ప్రజలకు క్లారిటీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చారో లేదో బండి సంజయ్‌కు తెలియకపోతే, పార్టీలో ఇంటర్నల్‌గా చర్చ చేసుకోండి. బండి సంజయ్ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు. రాష్ట్రంలో ఎవరికి ఓటు వేయాలో ప్రజలకు తెలుసు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ ఒక కులం, ఒక మతం ఓట్లతో గెలవలేదు. అన్ని వర్గాల వారు ఓట్లు వేశారు. రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో బీసీ బిడ్డకు టికెట్ ఇచ్చారు. ప్రజలు ఆదరించారు. తెలంగాణ రాష్ట్రానికి నిధుల కోసం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కృషి చేయాలి. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధి కోసం పదే పదే ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. గత పాలకులు దౌర్జన్యంగా దోచుకున్న తెలంగాణను కాపాడాలి. మోదీ, అమిత్ షాపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి నిధులు తేవాలి. హైదరాబాద్ మెట్రో విస్తరణ, ట్రిపుల్ ఆర్, మూసీ పునరుజ్జీవానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలి. బండి సంజయ్ కులాలు, మతాల ప్రస్తావన పక్కన పెట్టి అభివృద్ధి గురించి మాట్లాడాలి. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి కిషన్ రెడ్డి, బండి సంజయ్ చొరవ చూపాలి' అని చామల డిమాండ్ చేశారు.

## తెలంగాణ స్పీకర్‌పై కేటీఆర్ కోర్టు ధిక్కార పిటిషన్..



**హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే హైదరాబాద్) :** పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జాప్యం చేస్తున్నారంటూ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టులో ధిక్కార పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ పిటిషన్ సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు రాబోతోందిగతంలో అత్యున్నత న్యాయస్థానం నిర్దేశించిన

2లో

## కర్మ హిట్స్ బ్యాక్ ట్వీట్‌పై కవిత స్పందన..

**హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే హైదరాబాద్) :** జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్, బీజేపీలకు గట్టి షాక్ ఇచ్చాయి. బీఆర్ఎస్ నేతలైతే గెలుపు తమదే అంటూ గట్టి నమ్మకంతో ఉన్నారు. కానీ, ఫలితం వచ్చిన తర్వాత ఆ పార్టీ నేతలంతా షాక్‌కు గురయ్యారు. సిట్టింగ్ స్థానం తమదే అనుకుని ఎంతో ధీమాతో ఉన్నవారికి ప్రజా తీర్పు మింగుడు పడడం లేదు. అయితే, ఫలితాల రోజు ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన పోస్టు నెట్టింట వైరల్‌గా




2లో

## తల్లి లేని వేళ తండ్రి క్రూరత్వం..

**కరీంనగర్ జిల్లా, నవంబర్ 16 (నమస్తే హైదరాబాద్) :** వావిలాలపల్లిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మానసిక అంగవైకల్యంతో బాధపడుతున్న ఆ అభం శుభం తెలియని చిన్నారులను గొంతు నులిమి చంపడానికి సొంత తండ్రే ప్రయత్నించాడు. మృత్యువు ఉచ్చు బిగించిన ఆ క్రూర క్షణాన.. తల్లి పోచమ్మ పని నిమిత్తం బయటకు వెళ్లడం ఆ పిల్లల పాలిట శాపమైంది. అసలు ఏం జరిగిందంటే..

మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలం వెంకటరావుపేటకు చెందిన మల్లేశం, పోచమ్మ దంపతులు. వారికి లోకంతో సంబంధం లేకుండా.. తమ లోకంలో తామే బతికే మానసిక వైకల్యం గల ఓ కొడుకు, కూతురు ఉన్నారు. పోచమ్మ రోజూ వారికి సేవ చేస్తూ, వారి అవసరాలు తీరుస్తూ తన జీవితాన్ని వారి కోసమే అంకితం చేసింది. అయితే.. శనివారం సాయంత్రం ఆమె ఏ పనో మీద బయటకు వెళ్లిన సమయాన్ని అదునుగా చేసుకుని, భర్త మల్లేశం ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.



అసహాయులైన ఆ పిల్లలకు కూల్ డ్రింక్‌లో విషం కలిపి తాగించాడు. అది సరిపోదన్నట్టు, ఆ తర్వాత వాళ్ల గొంతులు నులిమి చంపేందుకు ప్రయత్నించాడు. విషం, ఉరి బిగింపుతో ఇద్దరూ చిన్నారులు అపస్మారక స్థితిలోకి వెళ్లగానే, మల్లేశం అక్కడి నుంచి

2లో

# సజ్జనార్‌ను కంగ్రాట్స్ చెప్పిన సీవీ ఆనంద్

బొమ్మ వెబ్‌సైట్ల విడుదల చేయడం ద్వారా సినీ పరిశ్రమకు కోట్లాది రూపాయల నష్టాన్ని కలిగించాడు. ఈ పైరసీ ముఠా కార్యకలాపాలను గుర్తించిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు జూన్ 5వ తేదీ నుంచే లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. ఈ హ్యాకర్లు అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి, కంటెంట్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ల (%జణచీ%) సర్వర్‌లను లక్ష్యంగా చేసుకున్నారు. కొత్త సినిమా ప్రివ్యూలు లేదా డిజిటల్ రిలీజ్‌కు సిద్ధంగా ఉన్న ఫైళ్లను తస్కరించి, కొన్ని గంటల్లోనే హెచ్‌డీ నాణ్యతతో ఆన్‌లైన్‌లో ఉంచేవారు. కరీబియన్ దీవుల నుంచి ఈ పైరసీలు చేసేవాడు.
విదేశాల్లో ఉంటూనే పోలీసుల దర్యాప్తును చూసి, రవి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ పోలీసులకు సవాల్ విసిరాడు. 'నన్ను పట్టుకునే దమ్ము మీకు లేదు' అంటూ ఛాలెంజ్ విసిరాడు. ఈ ఛాలెంజ్‌ను హైదరాబాద్ పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ ఆదేశాల మేరకు, డీసీపీ కవిత బృందం అతడి కదలికలను ట్రాక్ చేసింది. అతడి లొకేషన్, ఐపీ అడ్రస్‌ల ఆధారంగా పూర్తి సమాచారాన్ని సేకరించింది. చివరగా.. రవితో విభేదాల కారణంగా భార్య దూరంగా ఉంటుండగా ఆమె ఇచ్చిన సమాచారంతో ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చిన అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఐ బొమ్మ, బొప్పమ్ టీవీ వెబ్‌సైట్లను బ్లాక్ చేశారు.

# పదవుల పంపకానికి కొత్త ఫార్ములా

హాజరయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం గాంధీ మైదానంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇక ప్రధాని షెడ్యూల్ బట్టి తేదీని నిర్ణయించనున్నట్లు తెలుస్తోంది. సోమవారం (నవంబర్ 17) జరగనున్న మంత్రివర్గ సమావేశంలో అసెంబ్లీ రద్దుకు ఆమోదం తెలిపి.. ఆ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత నీతీశ్ తన రాజీనామాను గవర్నర్‌కు సమర్పిస్తారు. తద్వారా కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు ఏర్పాట్లు చేస్తారు.
బీజేపీకే సింహభాగం..
కాగా, ఈసారి మంత్రి పదవుల పంపకానికి కొత్త ఫార్ములా ఉపయోగిస్తున్నట్లు కూటమి వర్గాల సమాచారం. అందుకోసమే శనివారం కేంద్రమంత్రి అమిత్‌షాతో కూటమి నేతలు సమావేశమైనట్లు తెలుస్తోంది. ఆరుగురు ఎమ్మెల్యేలకు ఒక మంత్రి పోస్టు లెక్కన పదవుల పంపకం జరగనుందని సమాచారం. అలా అయితే మంత్రివర్గంలో బీజేపీకే సింహభాగం వాటా దక్కే అవకాశం ఉంది. బీజేపీ నుంచి 15- 16, జేడీయూ నుంచి 14 మంది మంత్రులు ఉండనున్నారు. 19 సీట్లు గెలిచిన కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని ఎల్జేపీ (రాం విలాస్) మూడు మంత్రి పదవులు దక్కే అవకాశం ఉంది. ఇక ఐదు సీట్లు గెలిచిన హిందుస్తాన్ ఆవామీ మోర్చా, నాలుగు స్థానాలు కైవసం చేసుకున్న రాష్ట్రీయ లోక్ మోర్చాలకు ఒక్కో మంత్రి పదవి దక్కనున్నట్లు సమాచారం.

# కర్మ హిట్స్ బ్యాక్ ట్వీట్‌పై స్పందించిన కవిత..

మారిన సంగతి తెలిసిందే. కర్మ హిట్స్ బ్యాక్ అంటూ ఆమె చేసిన ట్వీట్.. తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఆమె ఎవరిని ఉద్దేశించి ఆ పోస్టు పెట్టారనేది బహిరంగ రహస్యమే అయినా దానిపై తీవ్ర ఆసక్తి నెలకొంది. అయితే, తాజాగా కవిత ఆ పోస్టుపై స్పందించారు.కర్మ హిట్స్ బ్యాక్ అంటూ ఎవరిని ఉద్దేశించి ట్వీట్ చేశారంటూ మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. జై తెలంగాణ అంటూ కవిత సమాధానమిచ్చారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో ప్రజలు చెప్పిన వాటి ఆధారంగానే తాను ఆరోపణలు చేసినట్లు చెప్పుకొచ్చారు. తాను ఏసీ రూమ్‌లో కూర్చొని మాట్లాడడం లేదని.. తన ఆరోపణలకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ వివరణ ఇచ్చినందుకు సంతోషమని అన్నారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, గంగుల కమలాకర్ సైతం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిగతా వాళ్లూ ఈ ఒరవడిని కొనసాగించాలని ఆకాంక్షించారు. నక్కలగండి ప్రాజెక్టు వ్యవహారంపై జాగృతి చేసిన డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గిందని చెప్పుకొచ్చారు. తనపై బీఆర్ఎస్ వాళ్లు చేసే కామెంట్లకు జాగృతి కార్యకర్తలు కౌంటర్ చేస్తారని హెచ్చరించారు.బాధ్యత గల ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తే వివరణ ఇవ్వాలే తప్ప ఎదురుదాడికి దిగడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో అంతర్గతంగా జరుగుతున్న పరిణామాలను సీఎం రేవంత్ రెడ్డి అనుకూలంగా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. అసలు రేవంత్ రెడ్డికి మాట్లాడే అవకాశం ఇచ్చిందే బీఆర్ఎస్ వాళ్లని ఆగ్రహించారు. ఏ పార్టీ కూడా ఆడవాళ్లకు న్యాయం చేయడం లేదని.. కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం మహిళలే ధర్నాలు చేశారని కవిత ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీని పక్కనపెట్టి ప్రియాంక గాంధీకి న్యాయం చేయమని ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడగలరా? అని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో తన పాత్ర ఏమీ లేదని.. తాను ప్రేక్షకపాత్ర మాత్రమే వహించినట్లు చెప్పుకొచ్చారు కవిత.

# తల్లి లేని వేళ తండ్రి క్రూరత్వం..

పారిపోయాడు. పని ముగించుకుని ఇంటికి తిరిగొచ్చిన తల్లి పోచమ్మకు ఆ దృశ్యం చూసి గుండె పగిలింది. నిశ్శబ్దంగా.. కదలిక లేకుండా పడి ఉన్న తన పిల్లలను చూసి ఆమె శోకసముద్రంలో మునిగిపోయింది. ఆమె వేసిన ఆర్తనాదం ఆ వీధినే కదిలించింది. స్థానికుల సహాయంతో ఆ నిస్సత్తువగా ఉన్న పిల్లలిద్దరినీ వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే.. విధి మరింత క్రూరంగా వ్యవహరించింది. చికిత్స పొందుతూ కన్న కూతురు మృతి చెందగా.. కొడుకు ఆశ్రిత్ పరిస్థితి మాత్రం ఇంకా విషమంగా ఉంది. ఆ తల్లి శోకం ఆకాశాన్ని తాకుతోంది. తండ్రి పడిన మానసిక వేదన, ఆర్థిక ఇబ్బందులు ఏమైనా కావచ్చు, అభం శుభం తెలియని కన్న బిడ్డల ప్రాణాలు తీసేంత క్రూరత్వం దేవుడు కూడా క్షమించలేనిది.
స్థానికుల కథనం ప్రకారం.. ఇద్దరు పిల్లలు నిత్యం వైకల్యంతో బాధపడుతుండటం, వారి ఆలనా పాలనా చూసుకోవడం, దానికి తోడు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో తండ్రి నిరాశ, నిస్పృహకు లోనై ఈ దారుణానికి పాల్పడి ఉండవచ్చు. ఇలాంటి ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను పోషించే కుటుంబాలకు ప్రభుత్వం, సమాజం నుంచి తగిన సహాయం, భరోసా లభించకపోవడం కూడా ఈ ఘాతుకానికి ఒక కారణం కావచ్చు. ప్రత్యేక వైద్య సదుపాయాలు, ఆర్థిక భద్రత లేకపోవడం వల్ల ఆ తండ్రి తన భారంగా భావించి ఈ అమానవీయ చర్యకు ఒడిగట్టాడు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుడు మల్లేశం కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఈ ఘటన సమాజంలోని లోపాలను, ప్రత్యేక అవసరాలున్న కుటుంబాల పట్ల మన నిర్లక్ష్యాన్ని కళ్లకు కట్టినట్టు చూపించింది.

# తెలంగాణ స్పీకర్‌పై కేటీఆర్ కోర్టు ధిక్కార పిటిషన్..



మూడు నెలల గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని, ఇది కోర్టు ఆదేశాలను ధిక్కరించడమేనని పిటిషన్‌లో పేర్కొన్నారు ఎమ్మెల్యేలపై విచారణకు సంబంధించి తమకు మరింత గడువు కావాలని కోరుతూ స్పీకర్ కార్యాలయం సైతం ఇప్పటికే సుప్రీంకోర్టులో అదనపు పిటిషన్ దాఖలు చేసింది. బీఆర్ఎస్ పిటిషన్‌తో పాటు స్పీకర్ కార్యాలయం వేసిన అదనపు పిటిషన్‌పై కూడా సోమవారం విచారణ జరగడం ఖాయమైంది.

# సుందర నగరంగా తిరుమలగిరి

**తిరుమలగిరి, నవంబర్ 16 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి)** వ్యాపార, వాణిజ్య పరంగా దినదినాభివృద్ధి చెందుతున్న తిరుమలగిరి మున్సిపాలిటీ నీ సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు ఆదివారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ఆయన తన కార్యకర్తలతో బైక్ ర్యాలీ ద్వారా వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ ప్రాంతం నుండి ఉద్యమాలు నిర్వహించి ఎమ్మెల్యేగా విజయం సాధించానని అన్నారు, తిరుమలగిరి ప్రాంతంలో ఏ సమస్యలు ఉన్నాయో తనకు పూర్తిగా అవగాహన ఉందని అన్నారు అలాగే ఇటీవల తిరుమలగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నూతన రేషన్ కార్డుల పంపిణీ కోసం వచ్చిన సందర్భంగా తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్ల రూపాయలను మంజూరు చేశారని ఆయన అన్నారు అట్టి నిధులతో తిరుమలగిరి మున్సిపాలిటీలో సిసి రోడ్లు మురుగు కాల నిర్మాణం రోడ్డు నిర్మాణాన్ని చేపట్టి తిరుమలగిరి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన చెప్పారు అలాగే నియోజకవర్గంలో మోత్కూరు మున్సిపాలిటీకి మరో 10 కోట్ల రూపాయలను మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తాను అభ్యర్థిస్తానని అన్నారు తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తిరుమలగిరిని ఎంతో అభివృద్ధి చేశానని ఆయన చెప్పారు, ఈ సందర్భంగా బైక్ పై అన్ని వార్డులలో పర్యటించి స్వయంగా సమస్యలను తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్



యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మూల రవీందర్ రెడ్డినాయకులు సుంకరీ జనార్ధన్ శాగంటి రాములు వంగాల డానియల్ ,తిరుమణి యాదగిరి. కొత్తగట్టు రాజు ఫతేపురం సుధాకర్ మెతుకు నరసింహ బోండ్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనపూర్ లో నీలిమ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం


## ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలి: నాగేష్ నీలిమ హాస్పిటల్ ఏవో





**పోచారం నవంబర్ 16 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం ఘనపూర్ గ్రామంలో ఆదివారం నీలిమ హాస్పిటల్ ఏవో నాగేష్ ఆధ్వర్యంలో నీలిమ హాస్పిటల్ వైద్యులచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గ్రామస్తులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు వైద్యులు అవసరమైన వారికి వివిధ రకాల పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇచ్చి వాటితో పాటు 50% గ్యారెంటీ కార్డును వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఏవో నాగేష్ మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరంలో అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందించబడతాయని వివిధ రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేయడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా ఇస్తామని మా నీలిమ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ సౌకర్యం కూడా ఉన్నదని ప్రజలందరూ నీలిమ హాస్పిటల్ సేవలను వినియోగించుకోవాలని ప్రతి పేద కుటుంబానికి వైద్య సేవలు అందించాలనే ముఖ్య ఉద్దేశం తో నీలిమ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో భరత్ రెడ్డి వైద్య సిబ్బంది గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో ఆర్ఎస్ఎస్ పదసంచలన్





**ఉప్పల్,నవంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నాచారం నగర్ ఆధ్వర్యంలో పథసంచలన్ నాచారం రాఘవేంద్ర నగర్, అన్నపూర్ణ కాలనీ,రవీంద్ర నగర్,శాంతి గార్డెన్స్,ఇందిరా నగర్,లలో నిర్వహించడం జరిగింది.అనంతరం జరిగిన సంపత కార్యక్రమంలో ముఖ్యవక్తలు బ్రహ్మయ్య చౌదరి, సంఘ్ ను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వయం సేవక్ పోతగాని గోపాల్ గౌడ్, మరియు నాచారం డివిజన్ పరిధిలోని ఇతర స్వయం సేవక్ లు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో ఘనంగా గ్యార్మీ షరీఫ్ ఉత్సవం

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ. జలీల్ పాషా ఆధ్వర్యంలో**






**ఉప్పల్, నవంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):**రామంతపూర్ శ్రీనగర్ కాలనీలోని జలీల్ మంజిల్ లో గ్యార్మి షరీఫ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్,మౌలానా మొయినుద్దీన్, శ్రీకాంత్ యాదవ్, వి,భాస్కర్, రవి, అజ్మత్ పాష, ఎం. జంగయ్య, సత్యనారాయణ, భాస్కర్, రామంతాపూర్ నాయీముద్దీన్ , మౌలానా మొయిన్ ఉద్దీన్, మౌలానా హాజీ, గౌస్ బాయ్,, పాషా, మహమూద్, అజ్మత్, ఇస్మాయిల్, ఖాదీర్ , వాసీద్. చెంచుల్, రాజమల్లు, వెంకటేశ్వర్లు, నర్సింహా, ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఏ జలీల్ పాషా మాట్లాడుతూగ్యార్మి పండగ కార్యక్రమంలో భాగస్వాములైన వారికి ఆ అల్లా దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ఆయన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గార్మి ఉత్సవాలకు హాజరైన అతిథులకు ఎంఏ జలీల్ పాషా ఘనంగా సత్కరించారు.

# సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

## స్థానిక కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ





**కాజీపేట నవంబర్ 16 నమస్తే హైదరాబాద్** 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ వడ్డెర కాలనీలో ఇంద్రమ్మ ఇంటికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తున్న స్థానిక 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రతి పేదవానికి ఇంద్రమ్మ ఇల్లు అనే వాగ్దానం చేసినట్టుగా ప్రతి ఒక్కరూ సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఆకర్షితులయ్యారు అలాగే అడగంగానే ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేస్తున్న స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రాంతి భరత్ నదునూరి కుమార్ స్వామి రాంసింగ్ ముల్కల రాజు తదితరులు పాల్గొన్నారు

# సౌత్ పంచవటి కాలనీ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన సుభాష్ నాయక్

### నూతన అధ్యక్షుడుగా సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా దుర్గ ఎన్నిక



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని సౌత్ పంచవటి కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షులుగా సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి దుర్గా, సలహాదారులు బండారి మల్లేష్ , నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు నటరాజ్, సుబ్బారావు, బాపి రెడ్డి, యాదగిరి గౌడ్, నాగరాజు, రమేష్, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా 2వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్ నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకతీతంగా కాలనీ అభివృద్ధి కోసం అందరిని కలుపుకొని కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ గోవింద్, కాలనీవాసులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# కేజీకేఎస్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

### జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బుర్ర శ్రీనివాస్ గౌడ్, బండి రంజిత్ కుమార్ గౌడ్



**కాజీపేట, నవంబర్ 16 (నమస్తే హైదరాబాద్ ):** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాజీపేట, విష్ణుపురి లో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకట రమణ హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు రమణ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా నూతన కమిటీని జిల్లా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .అధ్యక్షులుగా బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బండి రంజిత్ కుమార్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా గడ్డం యాదగిరి గౌడ్, గౌరవ సలహాదారులుగా బుర్ర సుధాకర్ గౌడ్, వల్లలా గంగాధర్ గౌడ్, జనగాని బిక్షపతి గౌడ్, మోడెం రాజేందర్ గౌడ్, కోటగిరి రాజు గౌడ్, బుర్ర రాజమౌళి గౌడ్, కాసగోని రవి గౌడ్ లను, జిల్లా ఉపాధ్యక్షులుగా కోతి సాంబరాజు గౌడ్, మార్క రామన్న గౌడ్, కారంగుల రవి గౌడ్, జనగాని సాయికుమార్ గౌడ్, మోటపోతుల రాజు గౌడ్, మాచర్ల కుమారస్వామి గౌడ్ లను, జిల్లా సహాయ కార్యదర్శిలుగా గౌని సాంబయ్య గౌడ్, దూలం ప్రభాకర్ గౌడ్, అముదాలపల్లి మల్లేశం గౌడ్, గట్టు శ్రీధర్ గౌడ్, కళ్లేపు శోభారాణి గౌడ్, పోశాల అశోక్ గౌడ్ లను ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా నాగపురి రాజయ్య గౌడ్, గంగపురం వేణు గౌడ్, పంజాల చతారీ గౌడ్, బోనాగాని రమేష్ గౌడ్, మార్క రఘుపతి గౌడ్, చిర్ర పైడాద్రి గౌడ్, మాచర్ల సదానందం గౌడ్, బండి రాజు గౌడ్, గడ్డం వీరాంజనేయులు గౌడ్, తాళ్లపల్లి వెంకటనారాయణ గౌడ్, మోటపోతుల రవీందర్ గౌడ్, గద్దె అశోక్ గౌడ్, చింతరాజు గౌడ్, బుర్ర స్వప్న గౌడ్, చింత రాజు గౌడ్, మంద రమేష్ గౌడ్, బండి సదానందం గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ సారా వెంకటేష్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా గట్టు కార్తీక్ గౌడ్, కోకన్వీనర్ లుగా గడ్డం మణికంఠ గౌడ్, బండి రాజేష్ గౌడ్ బండి సతీష్ గౌడ్, బండి ప్రశాంత్ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్ల శ్రీరాములు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్ కేంద్రంలోని పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, స్వప్న,వివాహం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ వివాహానికి దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు హాజరై అక్షంతలతో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, మండలఎస్టీ సెల్ అధ్యక్షుడు సజ్జ నాయక్, రామచంద్రనాయక్, దౌపటి నరసింహులు, చింత నిఖిల్, బానోత్ శీను, బానోతు భాస్కర్, యాకన్న నరసింహ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్‌రెడ్డి కృషితో అందుబాటులోకి దూదేకుల సంఘానికి కమ్యూనిటీ సెంటర్








**ఉప్పల్, నవంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్‌లోని దూదేకుల సంఘానికి గొప్ప గౌరవం దక్కింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కృషితో దూదేకుల వారి కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయించారు. సుమారు రూ.7 కోట్ల విలువ చేసే 400 గజాల స్థలంలో మరో రూ.కోటిన్నర వ్యయంతో ఈ భవన నిర్మాణాన్ని చేయించారు. సోమవారం ఉప్పల్ దూదేకుల సంఘం నాయకులకు, వారి కుటుంబాలకు కమ్యూనిటీ సెంటర్‌ను అధికారికంగా అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ దూదేకుల సంఘం నాయకులు, వారి కుటుంబ సభ్యులు పరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి లను మర్యాద పూర్వకంగా కలిశారు. కమ్యూనిటీ సెంటర్ ఏర్పాటుకు కృషి చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఘనంగా సత్కరించారు.

ఖఅభివృద్ధి, సంక్షేమం కోసం కృషి:పరమేశ్వర్‌రెడ్డి

ఎలాంటి సమస్యలున్నా, ఏదైనా అభివృద్ధి, సంక్షేమానికి సంబంధిత అంశాలున్నా నా దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారం, స్థానిక కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి కృషితోనే కమ్యూనిటీ సెంటర్ అందుబాటులోకి వచ్చిందన్నారు. మీ అందరి కోసం నేను, కార్పొరేటర్ అన్ని వేళలా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు నాగుర్ బాషా,అల్లా భాషా,నడిపి మౌలానా,పీరంబి,చిన్న మస్తాన్,ఖాజా మౌలానా,సిద్ధయ్య,సిద్ధమ్మ,బక్క పీరయ్య,ఉసేన్,చిన్న మౌలానా,కె ఎన్ పీరయ్య,మబ్బు,రహమతుల్లా,ఎండి హుస్సేన్,ఖాజా భాషా,పకీరయ్య,బాల పీరమ్మ,నవీసాహబ్,రసూల్,నడిపి పేరయ్య,సీను,ఏసి సీను,అదంబి,మౌల్లబి,ఎండి రఫిక్,%ణజవీ% భాషా,డి దస్తగిరి,ఎన్ భాషా,కాసిం కొత్తపల్లి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి రామకృష్ణ,ఆకారపు అరుణ్, ఈగ ఆంజనేయులు,సల్లా ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28వ తేదీ వెలుగు గుట్ట చుట్టూ శ్రీ మల్లికార్జున స్వామివారి ఊరేగింపు



**ఉప్పల్, నవంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ క్రికెట్ స్టేడియం ప్రక్కనగల వెలుగు గుట్ట శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో ఈ నెల 18వ తేదీ మంగళవారం మాస శివరాత్రిని పురస్కరించుకొని సాయంత్రం 6 గంటలకు వెలుగు గుట్ట చుట్టూ స్వామివారి ఊరేగింపు, గిరి ప్రదక్షణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కార్యనిర్వాణాధికారి పెద్ది గారి శ్రీకాంత్ తెలిపారు. కొమళ్లపల్లి ఫణీ శర్మ, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

గిరిప్రదక్షిణ వలన సకల కర్మలు, గ్రహ, దారిద్ర్య దోషములు తొలగి అష్టైశ్వర్యములు, మోక్షము కలగి ఆధ్యాత్మిక జ్ఞానము సిద్ధించునని వారు తెలిపారు. భక్తులు ఈ మహత్కార్యంలో అధిక సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని కోరారు. భక్తులు సాంప్రదాయ దుస్తులతో, పాదరక్షలు లేకుండా “ఓం నమః శివాయ” భగవన్ నామస్మరణలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కైలాసగిరిలో 50 అంతస్తుల ఐకానిక్ భవనం,,,,

ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లేందుకు చర్యలు తీసుకుంటుంది. ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తూనే.. పరిశ్రమల ఏర్పాటు, ఇతర రంగాల అభివృద్ధికి పాటుపడుతోంది. ఈక్రమంలో పర్యాటక రంగానికి పెద్ద పీట వేస్తోంది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని ఆ ప్రాంతంలో 50 అంతస్తుల ఐకానిక్ బిల్డింగ్, 120 ఎకరాల్లో థీమ్ పార్క్ ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించింది. ఆ వివరాలు..

ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే కైలాసగిరిలో 50 అంతస్తుల ఐకానిక్ బిల్డింగ్ నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. తాజాగా మంత్రి నారాయణ విశాఖపట్నంలో చేపట్టిన అభివృద్ధి పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి నారాయణ కీలక ఆదేశాలు జారీ చేశారు. అలానే విశాఖలో కూటమి ప్రభుత్వం ప్రారంభించిన పలు కీలక ప్రాజెక్టుల పురోగతిపై అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు అనుసంధానంగా నిర్మిస్తోన్న మాస్టర్‌ప్లాన్ రోడ్ల పనులపై మంత్రి నారాయణ అధికారులను అడిగి పురోగతిని

4లో



# చిల్కానగర్ డివిజన్లోని పార్కుల అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

## -నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి : కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్, నవంబర్ 16 (నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ సీనియర్ సిటిజన్స్ పార్క్ లో, ఫ్రీడమ్ పార్కులో, నార్త్ కళ్యాణ్ పూరి పార్కులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను హార్టికల్చర్ విభాగమ అధికారులతో కలిసి పర్యవేక్షించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ ఫ్రీడమ్ పార్కులో గజబు చుట్టూ ఫ్లోరింగ్ పనులను, ఫ్రీడమ్ పార్కులో నూతన బోర్ ఏర్పాటు మొదలగు పనులను నిర్ణీత సమయంలో పూర్తిచేసి ప్రజలకు వీలైనంత త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని జిహెచ్ఎంసి ఆర్టికల్చర్ విభాగం అధికారులను ఆదేశించడం జరిగింది.

నార్త్ కళ్యాణ్ పూరి లోని పార్కులో స్ట్రీట్ లైట్స్ కి అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను అన్నిటిని వెంటనే తొలగించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని పార్కులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని తెలపడం జరిగింది.

కార్యక్రమంలో బాలాజీ ఎంక్లేవ్ అసోసియేషన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి ,ఓంకార్ సింగ్, వేణుగోపాల్ రెడ్డి, హార్టికల్చర్ విభాగమ అధికారులు బాలు,0బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ, ముద్దం శ్రీనివాస్ యాదవ్ ఫోటో బాలు,జగన్ శ్యామ్ ,బంటి గౌడ్ , మొదలగు వారు పాల్గొన్నారు

# ఈ నెల 28వ తేదీ వెలుగు గుట్ట చుట్టూ శ్రీ మల్లికార్జున స్వామివారి ఊరేగింపు



**ఉప్పల్, నవంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ క్రికెట్ స్టేడియం ప్రక్కనగల వెలుగు గుట్ట శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో ఈ నెల 18వ తేదీ మంగళవారం మాస శివరాత్రిని పురస్కరించుకొని సాయంత్రం 6 గంటలకు వెలుగు గుట్ట చుట్టూ స్వామివారి ఊరేగింపు, గిరి ప్రదక్షణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కార్యనిర్వాణాధికారి పెద్ది గారి శ్రీకాంత్ తెలిపారు. కొమళ్లపల్లి ఫణీ శర్మ, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

గిరిప్రదక్షిణ వలన సకల కర్మలు, గ్రహ, దారిద్ర్య దోషములు తొలగి అష్టైశ్వర్యములు, మోక్షము కలగి ఆధ్యాత్మిక జ్ఞానము సిద్ధించునని వారు తెలిపారు. భక్తులు ఈ మహత్కార్యంలో అధిక సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని కోరారు. భక్తులు సాంప్రదాయ దుస్తులతో, పాదరక్షలు లేకుండా "ఓం నమః శివాయ" భగవన్ నామస్మరణలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# లక్ష్మీనారాయణ కాలనీ లో విస్తృతం గా పర్యటించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

## -అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం





**ఉప్పల్, నవంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణ కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు.అదివారం ఉప్పల్ డివిజన్లోని రామంతాపూర్ లక్ష్మీనారాయణ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి రజిత పరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. లక్ష్మీనారాయణ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ని కోరారు. దీంతోపాటు డ్రైనేజీ సమస్య కూడా తీవ్రంగా ఉందనే విషయాన్ని రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి వివరించారు.లక్ష్మీనారాయణ కాలనీ లో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి అతిత్వరలో పనులు ప్రారంభమవుతాయని రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. కాలనీలో సిసి రోడ్డు తోపాటు, డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి లక్ష్మీనారాయణ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షులు లూకాస్ ,వెంకట్ రెడ్డి ,సురేందర్ రెడ్డి, మధుబాబు ,సుధాకర్ మురళి రెడ్డి దుర్గ మదర్ వల్లి బెస్త రవి బిక్షపతి చారి ,అశోక్ గౌడ్,నిరంజన్, హరి, ఇస్తరాకుల శీను, మీసాల రాములు, మన్మధరావు, మల్లు భాయ్, పొట్టి యాదగిరి, పరమేశ్వర్, లక్ష్మక్క, పోచం వేణు, ఇస్మాయిల్, చాంద్ బాషా, మస్తాన్, నరసింహ చారి, భాస్కర్, టైలర్ రాజు, మోహన్ చారి, షేక్ మదర్, పూర్ణచందర్ రెడ్డి, శ్రీధర్ ప్రసాద్, తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను కలసిన చిలుకా నగర్ డివిజన్ బిఆర్ఎస్ నేతలు



**ఉప్పల్, నవంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉద్యమకారులు, కార్యకర్తలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని వారి నివాసం లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం చిల్కానగర్ డివిజన్ లోని పలు కాలనీలలోని సంక్షేమం అభివృద్ధి, పార్టీ కార్యకలాపాలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వారు సానుకూలంగా స్పందిస్తూ చిల్కానగర్ డివిజన్ ను అభివృద్ధిలో పథం లో మరింత ముందుకు నడిపిస్తానని కాలనీల్లో ఎలాంటి అసౌకర్యాలున్నా నా దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తానని, మీరు నిత్యం ప్రజలతో మమేకం కావాలని డివిజన్ నాయకులకు ఆదేశించారు. చిల్కానగర్ డివిజన్ లో అతి త్వరలో పార్టీ నూతన అధ్యక్షుని కూడా ఎన్నుకుందామని అందరం కలసి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కైలాసగిరిలో 50 అంతస్తుల ఐకానిక్ భవనం,,,,

తెలుసుకున్నారు. మిగిలిన పనులను మరో ఆరు నెలల్లోగా పూర్తి చేయాలని నారాయణ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమైన ప్రాజెక్టుల పురోగతికి సంబంధించి అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు.

విశాఖపట్నం నగరం అభివృద్ధిలో భాగంగా వీఎంఆర్డీఏ చేపట్టిన 8 ఎంఐజీ ప్రాజెక్టులతో పాటు రహదారులు, డ్రెయిన్లు, ఇతర మౌలిక వసతుల పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఈ పనులను వేగవంతం చేయాలని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. వైజాగ్ నగరానికి ఐకాన్‌గా నిలిచేలా కైలాసగిరిపై 50 అంతస్తుల ఐకానిక్ భవనం నిర్మించనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. అలానే కొత్తవలస వద్ద 120 ఎకరాల విస్తీర్ణంలో ఒక థీమ్ బేస్డ్ సిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

రాష్ట్రంలో పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు గాను కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపిన నారాయణ.. వేగంగా టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ప్రకటించారు. అలానే వచ్చే సంవత్సరం జూన్ నెలాఖరు నాటికి లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. విశాఖ మాస్టర్‌ప్లాన్ డిజైన్‌ను కూడా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. వైజాగ్ నగరాన్ని ప్రణాళికాబద్ధంగా డెవలప్ చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే ఇప్పటికే కూటమి ప్రభుత్వం విశాఖలో 11 అంతస్తుల ఐకానిక్ బిల్డింగ్ నిర్మించిన సంగతి తెలిసిందే. ఈ బిల్డింగ్‌ని ఐటీ కంపెనీల కోసం కేటాయించన్నారు.

# నాకు ఏ కష్టం వచ్చినా రామోజీని తలచుకుంటే అదే తొలగిపోతుంది: సీఎం చంద్రబాబు

నమ్మిన సిద్ధాంతాల కోసం రామోజీరావు దేనినైనా వదులుకునేవారని సీఎం చంద్రబాబు అన్నారు. ఆయన సేవలను ఎప్పటికీ మర్చిపోలేమని పేర్కొన్నారు. రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు పేరిట ఏర్పాటు చేసిన 'రామోజీ ఎక్సలెన్స్' జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పాల్గొని మాట్లాడారు. ప్రజల పక్షాన బలంగా పోరాడిన యోధుడు రామోజీరావు అని సీఎం చంద్రబాబు కొనియాడారు. ఉన్నత విలువలతో నడుస్తున్న సంస్థ ఈనాడు అని, ఈ పత్రిక ద్వారా రామోజీరావు ప్రజలను సమాజసేవలో భాగస్వాములను చేశారని తెలిపారు. రామోజీలాంటి వారు పది మంది ఉంటే సమాజాన్ని సమూలంగా మార్చవచ్చని తెలిపారు.4 దశాబ్దాలకుపైగా రామోజీరావుతో నాకు అనుబంధం ఉంది. రామోజీరావు ఎవరినీ పిలవరు. ఎవరు వచ్చినా కాదనరు. వ్యతిరేక వార్తలు రాయవద్దని నన్ను ఎప్పుడూ కోరవద్దని రామోజీ అనేవారు. ఆత్మవిశ్వాసంతో రామోజీ ముందుకు సాగారు. మామూలు వ్యక్తులను అసాధారణ వ్యక్తులుగా రామోజీ మార్చేవారు. రామోజీ లాంటి వారు పది మంది ఉంటే సమాజాన్ని సమూలంగా మార్చవచ్చు. 50 ఏళ్ల తర్వాత ఏం చేయాలో ముందే ఆలోచించే వ్యక్తి రామోజీ. రామోజీ పట్టుదలకు రామోజీ ఫిల్మ్‌సిటీ ఒక ప్రత్యక్ష ఉదాహరణ. రామోజీ జీవితంలో ఎన్నో ఒత్తిళ్లు ఎదుర్కొన్నారు. ప్రభుత్వాలతో పోరాడి విజయం సాధించిన వ్యక్తి రామోజీ. మంచి చేస్తే మీతో ఉంటా. చెడు చేస్తే ఉతికి ఆరేస్తా అనేవారు రామోజీ. రామోజీరావు స్ఫూర్తి ఎప్పుడూ నాతో ఉంటుంది. నాకు ఏ కష్టం వచ్చినా రామోజీని తలచుకుంటే అదే తొలగిపోతుంది. – చంద్రబాబు, సీఎంనిజం తెలుసుకోవాలంటే ఈనాడు చదవాల్సిందే : రామోజీరావు సంస్థలు తెలంగాణకు గర్వకారణంగా నిలిచాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీ రెండువేల ఎకరాల కళాఖండమని, తెలంగాణకు నాలుగో అద్భుతంగా




ఆర్?ఎఫ్?సీ నిలిచిందని కొనియాడారు. ఆర్ఎఫ్‌సీని ఇబ్బంది పెట్టాలని కొందరు గతంలో ప్రయత్నించారన్న ఆయన, ఈనాడు, ఈటీవీని తెలుగు ప్రజలకు వ్యసనంగా రామోజీ మలిచారన్నారు. నిఖార్సైన నిజం ఏంటో తెలుసుకోవాలంటే ఈనాడు చదవాల్సిందేనని వ్యాఖ్యానించారు. ఈటీవీ రాత్రి 9 గంటల వార్తలను ఎక్కడున్నా తప్పనిసరిగా చూస్తానన్న ముఖ్యమంత్రి, పచ్చళ్లు తినిపించినా, పత్రిక చదివించినా రామోజీరావు గొప్పదనం కనిపిస్తుందన్నారు. రామోజీరావు పేరు కాదు, ఒక బ్రాండ్ : 'పొంతన లేని వివిధ రంగాల్లో ఒకే వ్యక్తి రాణించడం చాలా కష్టం. రామోజీరావు రోజుకు 18 గంటలు శ్రమించే వారు. రామోజీ ఏ రంగంలో అడుగుపెట్టినా తనదైన ముద్ర వేసేవారు. రామోజీ అవార్డు గొప్ప గౌరవంగా భవిష్యత్‌లో నిలుస్తుంది. రామోజీరావు స్ఫూర్తిని భావితరాలకు మనం అందించాలి. పదవుల గురించి సీఎంలకు తాను సిఫార్సు చేయనని నిక్కచ్చిగా చెప్పేవారు. రామోజీరావు పేరు కాదు, ఒక బ్రాండ్. రామోజీ గ్రూపు సంస్థలకు మా సంపూర్ణ సహకారం ఉంటుంది. రామోజీ అవార్డుల ఆలోచన చేసిన కుటుంబసభ్యులను అభినందిస్తున్నా. రామోజీ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని కుటుంబసభ్యులు భావించడం ప్రశంసనీయం' అని రేవంత్? మాట్లాడారు.




# ఏయూలో బ్యాక్‌లాగ్!

**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీచేసి న వ్యవహారంపై తీవ్రస్థాయిలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గుట్టు చప్పుడు కాకుండా ప్రక్రియను చేపట్టి, అనర్హులకు లబ్ధి చేకూర్చారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో దరఖాస్తు చేసిన వారిలో కొందరు కోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నట్టు సమాచారం. వివరాల్లోకి వెళితే..

ఏయూలో బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీచేయడం కొన్నేళ్లుగా సమస్యగా మారింది. ఇందుకోసం 2018లోనే నోటిఫికేషన్ ఇచ్చారు. కొన్ని కారణాలతో ప్రక్రియ ముందుకు సాగలేదు. మళ్లీ 2021లో 33 పోస్టులను భర్తీ చేసేందుకు అధికారులు మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చారు. దీనికి భారీ స్పందన వచ్చింది. సుమారు వెయ్యి మంది దరఖాస్తు చేసుకున్నారు. మెస్‌వర్కర్లు, తోటపని, హాస్టల్ సహాయ కుల పోస్టులకు కూడా ఎంబీఏ, ఎంటెక్, ఎంసీఏ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఆయా పోస్టులకు ఏడు, పదో తరగతి ఉత్తీర్ణత ఉంటే చాలని, ఇం టర్వ్యూలు లేకుండా మెరిట్ ప్రకారం పోస్టులను భర్తీ చేస్తామని అధికారులు ప్రకటించారు. దరఖాస్తు చేసిన కొందరు అభ్యర్థులకు సంబంధించిన విద్యార్హతలపై ఫిర్యా దులు, ప్రక్రియపై ఆరోపణలు వచ్చాయి. దీనిపై కొందరు కోర్టును ఆశ్రయించడం, న్యాయపరమైన చిక్కులతో ప్రక్రియ నిలిచిపోయింది. కొద్దిరోజుల కిందట ఈ ప్రక్రియను అధికారులు పూర్తిచేశారు. 33 బ్యాక్‌లాగ్ పోస్టులకు 28 పోస్టులను గుట్టుగా భర్తీ చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నియామక ప్రక్రియ సాగిన తీరు అధికారులకూ తెలియదని చెబుతున్నారు. నోటిఫికేషన్ ఇచ్చారా లేక, గత నోటిఫికేషన్ మేరకు చర్యలు తీసుకున్నారా అనేది అంతుపట్టని ప్రశ్నగా మారింది. అదే సమయంలో మెరిట్ జాబితాను అధికారులు వెబ్‌సైట్‌లో పొందుపర్చలేదు. సాధారణంగా వర్సిటీలో ఎటువంటి నియామకాలు చేపట్టినా వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. కానీ ఈ పోస్టుల విషయంలో ఆ పద్ధతి పాటించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వుల ను కూడా వ్యక్తిగతంగా అందించారు. అంతేకాకుండా నగరంలోని ఒకే ప్రాంతానికి చెందిన నలుగురికి బ్యాక్‌లాగ్ పోస్టుల్లో ఉద్యోగాలు వచ్చినట్టు చెబుతున్నారు. దీంతో ఉన్నతస్థాయి ఒత్తిళ్ల మేరకు ప్రక్రియను చేపట్టి ఉంటారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అధికారులే ప్రకటించాలి..

నిబంధనలకు అనుగుణంగా నియామక ప్రక్రియను చేపడితే అధికారులు వెల్లడించాలని పలువురు కోరుతు న్నారు. ఈ వ్యవహారంపై కొందరు కోర్టును ఆశ్రయించేం దుకు సిద్ధపడుతున్నట్టు సమాచారం. ఇప్పటికైనా ఏయూ ఉన్నతాధికారులు నియామక ప్రక్రియపై ప్రకటన విడుదల చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

# నగరంలో ఐకానిక్ భవనం

**50 అంతస్థులతో నిర్మించనున్న వీఎంఆర్‌డీఏ**
**కొత్తవలస, శొంఠ్యాంలో థీమ్‌బేస్డ్ సిటీస్**
**పురపాలక, పట్టణాభివృద్ధిశాఖా మంత్రి నారాయణ**

**నమస్తే హైదరాబాద్ :** నగరంలో 50 అంతస్థులతో ఐకానిక్ భవనం నిర్మిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ ప్రకటించారు. వీఎంఆర్డీఏ సమావేశమందిరంలో సంస్థ చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై అధికారులతో ఆదివారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుసంధానంగా ఏడు బృహత్తర ప్రణాళిక రహదారుల నిర్మాణంపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. విమానాశ్రయం ప్రారంభించే సమయానికి పూర్తి చేయాలన్నారు. ఒప్పందం మేరకు గడువులోగా పనులు పూర్తిచేసేలా కాంట్రాక్టర్లను అప్రమత్తం చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఎంఐజీ లే అవుట్లలో మౌలిక సదుపాయాల కల్పనపై శ్రద్ధ పెట్టాలన్నారు. కొన్ని డిసెంబరు నెలాఖరు, మిగిలినవి వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరుకు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌ఆర్‌ఎస్/బీపీఎస్ ధరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని, తద్వారా సంస్థకు ఆర్థిక పరిపుష్టి కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కొత్తవలసలో 120 ఎకరాలు, శొంఠ్యాంలో 80 ఎకరాల్లో థీమ్ బేస్డ్ సిటీస్ నిర్మాణం, ల్యాండ్ పూలింగ్, పీపీపీ ప్రాజెక్టుల స్థితిగతులపై ఆరా తీసి, పలు సూచనలు చేశారు. సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కేతన్‌గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్, జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీ కృష్ణ, ప్రధాన ప్రణాళిక అధికారి శిల్ప, ప్రధాన ఇంజనీర్ వినయ్‌కుమార్, జీవీఎంసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అనకాపల్లి, రాజమండ్రిలో పీసీబీ ఆఫీసులు

విశాఖలో చీఫ్ ఇంజనీరు కార్యాలయం

కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ కృష్ణయ్య


పనిభారం తగ్గించడం, నాణ్యమైన సేవలు అందించడం, సకాలంలో సమర్ధంగా పనిచేసే దిశగా ప్రతి జిల్లాలో కార్యాలయాలు ఏర్పాటుచేస్తున్నట్టు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి.కృష్ణయ్య తెలిపారు. ఇందులో భాగంగా అనకాపల్లి, రాజమండ్రిలో కార్యాలయాల ఏర్పాటుకు బోర్డు, ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు.

పరిశ్రమల పర్యవేక్షణ, తనిఖీలు, ప్రమాదాలు జరిగినపుడు వెంటనే ఘటనా స్థలానికి చేరుకునేలా అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరివరకు ఫార్మా, ఇతర పరిశ్రమలకు మరిన్ని సేవలు అందించేందుకు వీలుగా విశాఖపట్నంలో చీఫ్ ఇంజనీరు ఉండాలని అభిప్రాయపడ్డారు. కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా చాలా శాఖలకు జిల్లా స్థాయి అధికారులను నియమించారని, కాలుష్యనియంత్రణమండలి ఈఈ కేడర్‌లో కార్యాలయం ఉండాలన్నారు. మండలిల సంస్కరణలు అమలుచేశామన్నారు. బోర్డుకు అధికారుల కొరత ఉందని, చీఫ్ ఇంజనీరు నుంచి నాలుగు జోన్‌లకు జాయింట్ చీఫ్ ఇంజనీరు పోస్టులు, ఎస్‌ఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఇన్‌చార్జిలతో నెట్టుకొస్తున్నామనానరు. ఇటీవల 21 ఏఈ పోస్టులు భర్తీచేశామని, త్వరలో జిల్లాలకు కేటాయిస్తామన్నారు. ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్న తరుణంలో కాలుష్యనియంత్రణమండలి పాత్ర కీలకమన్నారు. పరిశ్రమ ఏర్పాటుకు అనుమతుల కోసం పారిశ్రామికవేత్తలు/వారి ప్రతినిధి జిల్లాల్లోని పీసీబీ కార్యాలయాల చుట్టూ తిరగకుండా మొత్తం ప్రక్రియ ఆన్‌లైన్‌లోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాఖపట్నంలో కాలుష్యనిర్ధారణ కోసం ప్రస్తుతం ఒక ఆన్‌లైన్ యాంబియంట్ ఎయిర్‌క్వాలిటీ యంత్రం ఉందని, మరో రెండు మూడు యంత్రాలను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.

# ధర్మసాగర్ రిజర్వాయర్ లో చేప పిల్లలు విడుదల

మత్స్యకారుల జీవనోపాధి బలోపేతమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం –మంత్రి వాకిటి శ్రీహరి





**ధర్మసాగర్ నవంబర్ 16 (నమస్తే హైదరాబాద్)** రాష్ట్రంలోని మత్స్యకారుల కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని మత్స్య పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు ధర్మసాగర్ మండల కేంద్రంలోని రిజర్వాయర్ లో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మత్స్య సంపద పెరిగితేనే మత్స్యకారుల ఆదాయం పెరుగుతుందని ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ లో పన్నెండు లక్షల యాభై వేల చేప పిల్లలను విడుదల చేసి మత్స్య సంపద పెంపుకు శ్రీకారం చుట్టారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ వాకిటి శ్రీహరి వార్డు మెంబర్ స్థాయి నుండి మంత్రి పదవి దాకా ఎదిగిన ప్రజానాయకుడని మత్స్యకారుల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన నేత అని తెలిపారు ధర్మసాగర్ చుట్టూ నాలుగు కాలువలు ఉండటంతో చేపలు బయటకు వెళ్లి మత్స్యకారులు నష్టపోతున్నారని కాలువల తూముల వద్ద ఇనుము జాలిలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు చేప పిల్లల పంపిణీని ఆగస్టు చివరి నాటికే ప్రారంభించేలా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు మత్స్య సహకార సంఘాల్లో సభ్యత్వం కోరిన అర్హులకు వెంటనే సభ్యత్వాలు ఇవ్వాలని పెండింగ్ దరఖాస్తులను ఆలస్యం లేకుండా మంజూరు చేయాలని కోరారు మరణించిన మత్స్య సహకార సంఘాల సభ్యుల కుటుంబాలకు అందాల్సిన పరిహారం అందడం లేదని దీనిపై మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టాలని అభ్యర్థించారు దేవాదుల ప్రాజెక్ట్ పరిధిలో ఏడూ రిజర్వాయర్లు ఉన్నట్టు గుర్తుచేస్తూ ధర్మసాగర్ ఘనపూర్ రిజర్వాయర్లలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన సంకల్పమని రాష్ట్రంలో ఎనిమిది మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చేపలతో పాటు రొయ్యల పెంపకాన్ని విస్తరించేందుకు చర్యలు చేపట్టామని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయనున్నామని రాష్ట్రవ్యాప్తంగా చెరువులు రిజర్వాయర్లు కాలువల తూముల వద్ద జాలిలు ఏర్పాటు చేయనున్నామని మత్స్య సహకార సంఘాల సభ్యులందరికీ ఉచిత బీమా వర్తిస్తుందని మొదటిసారిగా రాష్ట్రంలో నూట ఇరవై మూడు కోట్లతో చేప పిల్లల ఉచిత పంపిణీ జరుగుతోందని చేపల సైజు కౌంటింగ్ లో రాజీ పడకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రతి సంవత్సరం ఇరవై శాతం చేపల ఉత్పత్తి పెరుగుదల లక్ష్యంగా పనిచేస్తామని పంపిణీలో అవకతవకలు చేపల దొంగతనం వంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హన్మకొండ జిల్లాలో రెండు కోట్లు ఇరవై ఐదు లక్షల చేప పిల్లలను పంపిణీ చేస్తున్నామని చేప పిల్లలు విడుదల చేసిన చెరువుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని వివరించారుకార్యక్రమంలో ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ సాయి కుమార్ ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ఫిషరీస్ కమిషనర్ నిఖిల జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఫిషరీస్ శాఖ అధికారులు మత్స్య సహకార సంఘాల సభ్యులు ముదిరాజ్ గంగపుత్ర కులస్తులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూగుల్ రాకతో కంపెనీల ఏర్పాటుకు పలు దేశాల ఆసక్తి



**ప్రభుత్వ ఆహ్వానంతో సదస్సుకు హాజరైన ప్రతినిధులు**
**డేటా సెంటర్ ఏర్పాటుకు రిలయన్స్ సంసిద్ధం**
**పలు ఐటీ కంపెనీలకు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్**

**నమస్తే హైదరాబాద్ :** విశాఖ కొత్త నగరంగా, ఏఐ సిటీగా ఎదుగుతుంది. ఇక్కడి ఎకో సిస్టమ్ భవిష్యత్తు తరానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. టీసీఎస్‌కు దేశ నిర్మాణం ముఖ్యం. విశాఖలో పెట్టుబడులు పెట్టడం మా మనసుకు దగ్గరైన విషయం. ఇది అభివృద్ధి చెందుతున్న నగరం. అందరినీ కలుపుకుని పోయే విధానానికి మేము అనుకూలం.. అందుకే ఈ ప్రాంతం అభివృద్ధి ముఖ్యమైనది. పెట్టుబడి పెట్టడానికి కారణం కేవలం వ్యాపారమే కాదు.. నగరానికి ఉన్న సానుకూల దృక్పథంఒక కారణం. విశాఖలో నైపుణ్యతకు కొదవలేదు. సకాలంలో ప్రాజెక్టుపూర్తిచేసి డెలివరీ చేయాలన్న పట్టుదల ఉంది. అది మమ్మల్ని ఆకట్టుకుంది'.

– శ్రీధరన్ వెంకటరమణ, టీసీఎస్ కీలక ప్రతినిధి

సీఐఐ పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సును విజయవంతంగా నిర్వహించడం ద్వారా విశాఖపట్నం పేరుఅంతర్జాతీయంగా మార్మోగింది. రెండురోజుల సదస్సుకు 45 దేశాల నుంచి 640 మంది ప్రతినిధులు హాజరుకావడం సదస్సు ప్రాధాన్యతను తేటతెల్లం చేసింది. సదస్సులో పాల్గొన్న పారిశ్రామిక సంస్థలు విశాఖలో కంపెనీల ఏర్పాటుకు ముందుకు వచ్చాయి. కొందరు ఒప్పందాలు కూడా చేసుకున్నారు. ప్రసిద్ధ ఐటీ సంస్థ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు విశాఖను ఎంపికచేసిన అనంతరం నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో అనేకమంది విశాఖ పేరును పదేపదే చెబుతూ ప్రశంసిస్తున్నారు.

గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో విశాఖ ప్రాముఖ్యత ఏమిటో తెలుసుకునేందుకు పలుదేశాల ప్రముఖులు నగరానికి తరలివచ్చారు. భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని సీఎం చంద్రబాబునాయుడు, ఐటీ శాఖామంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు పలు దేశాలలో రోడ్‌షోలు నిర్వహించి అక్కడ ప్రముఖులను కలిసి ఆహ్వానించారు. సీఎం అరబ్ దేశాలు, ఇంగ్లండ్, లోకేశ్ ఆస్ట్రేలియా, మరికొన్ని దేశాల్లో పర్యటించారు. ఏపీలో వనరులు, వసతులు, ప్రభుత్వ రాయితీలను వివరించడంతో వారంతా సదస్సుకు హాజరయ్యారు. అంతేకాకుండా గూగుల్ వంటి సంస్థ విశాఖను ఎంచుకోవడంతో నగరం ప్రాముఖ్యత తెలుసుకునేందుకు పలుదేశాల ప్రతినిధులు వచ్చారు. ఇక్కడి అతిథి మర్యాదలు, విశాఖలో సుందర దృశ్యాలు, వనరులు వారిని మంత్రముగ్ధులను చేశాయి. పెట్టుబడుల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పలువురు కంపెనీ ప్రతినిధులు పరిశీలించి హామీలు ఇచ్చారు. పెట్టుబడులు కోసమే కాదని, నాలెడ్జిని ఇచ్చి పుచ్చుకోవడం, కొత్త ఆవిష్కరణలపై చర్చలు చేపట్టడంపై విశ్లేషణలకు సదస్సు వేదికగా మారిందని ప్రశంసించారు.

రిలయన్స్ డేటా సెంటర్

విశాఖలో గూగుల్ కంపెనీ ఒక గిగా వాట్ సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రకటన చేయడంతో ప్రపంచంలో అనేక కంపెనీల కన్ను విశాఖ వైపు పడింది. ఈ నేపథ్యంలో రిలయన్స్ సంస్థ ఒక గిగావాట్ సామర్థ్యంతో విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు నిర్ణయించింది. దీనికితోడు మరో కంపెనీ కూడా డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. పలు ఐటీ కంపెనీలు విశాఖలో తమ శాఖలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయి. త్వరలో టీసీఎస్, కాంగ్నిజెంట్ కార్యకలాపాలు ప్రారంభించనున్నాయి. ఇన్ఫోసిస్ విశాఖ సెంటర్‌ను విస్తరించనున్నది. ఈనెల 13వ తేదీన ఐటీ మంత్రి లోకేశ్ రుషికొండ ఐటీ సెజ్‌లో పలు కంపెనీలకు శంకుస్థాపన చేశారు. మరికొన్ని కంపెనీలు నగరంలో తమ కార్యకలాపాలు నిర్వహిచేందుకు ఆసక్తి చూపాయి. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు లోకేశ్ శంకుస్థాపనచేశారు.

పర్యాటక రంగానికి ఊతం

జలవిహార్ గ్రూప్ మధురవాడలో టూరిజం పార్కు ఏర్పాటు చేయనుంది. సన్ ఇనిస్టిట్యూట్ రూ.150 కోట్లతో బీచ్‌రోడ్డులో హొటల్ నిర్మించనున్నది. భోగాపురం ఎయిర్‌పోర్టు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు మరికొన్ని సంస్థలు ఉత్సాహం చూపిస్తున్నాయి. క్రూయిజ్ వ్యాపార విస్తరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. విశాఖ నుంచి చెన్నై వరకు నడుపుతున్న సీ క్రూయిజ్ ఫ్రీక్వెన్సీ పెంచేందుకు నిర్ణయించారు. విశాఖ శివారున హిందూజా గ్రూప్ థర్మల్‌ప్లాంట్‌ను విస్తరించనుంది. నక్కపల్లి సమీపంలో స్టీల్ సిటీ రానున్నది. పరవాడ, అచ్యుతాపురం ఫార్మాసిటీలలో పలు ఔషధ కంపెనీలు కొత్త యూనిట్లు ఏర్పాటుచేస్తున్నాయి. భాగస్వామ్య సదస్సు నిర్వహణ ద్వారా విశాఖలో పెట్టుబడులకు అవకాశాలు పెరిగాయని పారిశ్రామికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇది నగరాభివృద్ధికి దోహదపడడంతో పాటు ఉత్తరాంధ్ర పరిధిలోని యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని చెబుతున్నారు. నగరంలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సు విజయవంతమైందని కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ అన్నారు. అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయడంతోనే సాధ్యమయిందన్నారు. ఆదివారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ సదసు వేదిక నిర్మాణం నుంచి సెషన్ల నిర్వహణ బాధ్యతలు, ఫుడ్, రవాణా, హొటళ్లలో గదుల కేటాయింపు, ఎయిర్‌పోర్టులో స్వాగతం, ప్రముఖుల పర్యటనలు సాఫీగా సాగడానికి అ?ధికారులకు బాధ్యతలు అప్పగించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించామన్నారు. దేశ, విదేశాల నుంచి అతిథులు, పారిశ్రామికవేత్తలు వస్తున్న నేపథ్యంలో నగరంలో రోడ్లు, లైటింగ్, సుందరీకరణను జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ పర్యవేక్షించారన్నారు. ముఖ్య కూడళ్లను అద్భుతంగా అలంకరించారన్నారు. సదస్సులో ప్రతి హాలులో సెమినార్లు సజావుగా జరిగేలా ఒక్కో అధికారికి బాధ్యత అప్పగించామన్నారు. జీసీసీ ఎండీ కల్పనాకుమారి మొత్తం ప్రక్రియను పర్యవేక్షించారని, ప్రధాన హాలు బాధ్యత భీమిలి ఆర్డీవోకు అప్పగించామన్నారు. ఒప్పందాల నిర్వహణ, పారిశ్రామికవేత్తలతో సమన్వయం పరిశ్రమల శాఖ పర్యవేక్షించిందన్నారు. ప్రధాన వేదిక ముందు అలంకరణ వీఎంఆర్డీఏ చేపట్టిందన్నారు. ఎయిర్‌పోర్టులో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి అతిథులకు స్వాగతంపలికే సమయంలో సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు బాధ్యత కొందరు అధికారులకు అప్పగించామన్నారు. ప్రత్యేక విమానాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేశామన్నారు.

డెలిగేట్లు, అతిథులు, రాయబారులు, ఉన్నతాధికారులకు వాహనాలు, హొటళ్లలో గదుల కేటాయింపు తదితరాలను జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ చక్కగా పర్యవేక్షించారని ప్రశంసించారు. సదస్సుకు రెండురోజుల ముందుగానే సీఎం చంద్రబాబునాయుడు నగరానికి వచ్చారని అప్పటి నుంచి ప్రతి కార్యక్రమం సజావుగా జరిగేలా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. 13న నోవాటెల్‌లో సదస్సులు, ఒప్పందాలు జరిగాయని, 14న సదస్సుతో పాటు నోవాటెల్‌లో ఆర్థిక అంశాలపై సమావేశాలు జరిగాయన్నారు. ఎగ్జిబిషన్‌లో స్టాల్స్, రిజిస్ట్రేషన్, ఆంధ్రపెవిలియన్, సీఎం కార్యక్రమాల పర్యవేక్షణ, ప్రతి అంశానికి ఒక అ?ధికారిని నియమించామన్నారు. వాహనాల పార్కింగ్ ప్రముఖుల వాహనాల రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా నగర పోలీసులు చక్కగా పనిచేశారని ప్రశంసించారు. అనేక దేశాల నుంచి వచ్చిన అతిథుల భద్రత, నగరంలో ట్రాఫిక్ తదితరాలన్నీ సీపీ శంఖబ్రతబాగ్చి పర్యవేక్షణలో పక్కా ప్లానింగ్‌తో నిర్వహించారన్నారు. సదస్సు సజావుగా జరగడంతో విశాఖకు మంచి పేరు వచ్చిందని, దీనికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, సీఐఐ టీమ్, మీడియాకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.



## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం



**నమస్తే హైదరాబాద్ :** డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యమని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి అన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనే ధ్యేయంగా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు 'అభ్యుదయం' పేరుతో పోలీసు శాఖ చేపట్టిన సైకిల్ యాత్ర ఆదివారం సాయంత్రం వడ్డాది చేరుకుంది. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ, తెలిసీతెలియని వయసుల్లో విద్యార్థులు, యువత మత్తుపదార్థాలకు అలవాటుపడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను నిరంతరం గమనిస్తూ, చెడు అలవాట్ల దరికి చేరకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, సీఐ కోటేశ్వరరావు, ఎస్ఐ ఎ.శ్రీనివాసరావు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని విశాఖ రేంజి డీఐజీగోపీనాథ్ జట్టి బుచెయ్యపేట పోలీసులను ఆదేశించారు. ఆదివారం ఆయన పోలీసు స్టేషన్‌ను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులు, దర్యాప్తులో పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను కఠినంగా అమలు చేయాలని, వాహనచోదకులు సీటు బెల్ట్/ హెల్మెట్ వాడకం నిబంధలను కచ్చితంగా పాటించేలా చూడాలన్నారు. వివిధ రూట్లలో తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ మండలం మీదుగా గంజాయి రవాణాను పూర్తిగా కట్టడి చేయాలని ఆదేశించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ప్రజలు వీటి బారిన పడకుండా వుండేందుకు గ్రామాల్లో ప్రచారం నిర్వహించడంతోపాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, మహిళా చట్టాలు, హెల్ప్‌లైన్ వినియోగంపై గ్రామాల్లో ప్రచారం చేయాలని అన్నారు. డీఐజీ వెంట ఎస్ఐలు ఎ.శ్రీనివాసరావు, రఘువర్మ, నారాయణరావు, పోలీసు సిబ్బంది వున్నారు.

## బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు..

### అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు: ప్రధాని మోదీ



**నమస్తే హైదరాబాద్ :** బీహార్ ప్రజలకు రాజకీయాలు నేర్పించాల్సిన అవసరం లేదని, వార%శీ% ప్రపంచానికి రాజకీయాలను వివరిస్తారని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్ సూరత్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ, బీహార్ కుల ఆధారిత రాజకీయాలను తిరస్కరించిందని అన్నారు. బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై దాడి చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల విజయాన్ని ఆయన చారిత్రాత్మకమని అభివర్ణించారు. బీహార్ విజయం అభివృద్ధి చెందిన భారతదేశం కోసం దృఢ సంకల్పాన్ని బలోపేతం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. బీహార్ ప్రజలు మత విషాన్ని తిరస్కరించారని, అభివృద్ధి ఎజెండాను ఆమోదించారని అన్నారు.

అంతకుముందు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూరత్‌లో బీహార్ ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బీహార్ ప్రజలను కలవకుండా మనం సూరత్‌ను వదిలి వెళితే, మన ప్రయాణం వృథా అయినట్లు అనిపిస్తుంది. అందువల్ల, గుజరాత్‌లో, ముఖ్యంగా సూరత్‌లో నివసిస్తున్న బీహారీ సోదరుల మధ్యకు వచ్చి ఈ విజయోత్సవంలో భాగం కావడం నా బాధ్యత" అని అన్నారు.

గుజరాత్ అభివృద్ధి భారతదేశ అభివృద్ధితో ముడిపడి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. దీనిని ఏ ఒక్క రాష్ట్రంతోనూ ముడిపెట్టకూడదన్నారు. ఈ అభివృద్ధిలో బీహార్ ప్రజలు గణనీయమైన పాత్ర పోషించారు. బీహార్ ప్రజలు ప్రపంచానికి రాజకీయాలను వివరిస్తారని ఆయన అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో, సోదరసోదరీమణులు ప్రతిపక్ష పార్టీలకు తగిన సమాధానం ఇచ్చారు. బీహార్ ప్రజలు అభివృద్ధి ఎజెండాను ఆమోదిస్తూ ప్రతిపక్షాన్ని పూర్తిగా తిరస్కరించారు. సూరత్‌లో పనిచేస్తున్న బీహార్ ప్రజలకు ఇక్కడ కూడా పూర్తి హక్కులు ఉన్నాయని ప్రధాని అన్నారు. బీహార్ ప్రజలు కుల రాజకీయాలను తిరస్కరించారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. సమాజంలోని ప్రతి వర్గం ఎన్డీఏకు మద్దతు ఇచ్చింది. కాంగ్రెస్, ఇతర పార్టీలు బీహార్ ప్రజలకు సాకులు చెప్పడానికి ప్రయత్నించాయి. కానీ వారు వినలేదు. దేశం ఈ ముస్లిం లీగ్-మావోయిస్ట్ కాంగ్రెస్‌ను తిరస్కరించిందని ప్రధాని అన్నారు. జాతీయవాద ఆలోచనలతో పెరిగిన కాంగ్రెస్ పార్టీలో పెద్ద భాగం ఉంది. పెద్దల చర్యలతో దేశం విచారంగా ఉంది. ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎవరూ రక్షించలేని పరిస్థితి ఏర్పడిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

## ముస్లిం సంక్షేమానికి సీఎం కృషి: టీడీపీ



**నమస్తే హైదరాబాద్ :** ఎమ్మిగనూరు, నవంబరు 16: ముస్లింల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని, ఇచ్చిన మాట ప్రకారం ఇమామ్, మౌజమ్‌లకు వేతనాలు విడుల చేశారని జామీయ మసీదు అధ్యక్షుడు సాబీర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఉసేన్ పీరా, టీడీపీ ముస్లిం, మైనార్టీ నాయకులు కలీముల్లా, కేఎండీ ఫరూక్, బందనవాజ్, తురేగల్ నజీర్, కౌన్సిలర్లు ఇసాక్, అమాన్, వహీద్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ చిత్రపటాలకు నాయకులు క్షీరాభిషేకం చేశారు. న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సలీమ్, అబ్దుల్లా, రఫీక్ పాల్గొన్నారు.

## అడ్డులేని గ్రావెల్ మాఫియా 'సబ్బవరం'లో యథేచ్ఛగా ప్రకృతి వనరుల దోపిడీ



**అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు తవ్వకాలు, రవాణా**

**అధికార, విపక్ష నేతలు కుమ్మక్కు**

**ఫిర్యాదు చేసే వారిపై భౌతిక దాడులు, బెదిరింపులు**

**గ్రావెల్ రవాణా వాహనాలతో ధ్వంసమవుతున్న బీటీ రోడ్లు**

**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని పలు గ్రామాల్లో గ్రావెల్ మాఫియా రెచ్చిపోతోంది. అర్ధరాత్రి తరువాత నుంచి తెల్లవారుజాము వరకు గ్రావెల్ తవ్వి, తరలించుకుపోతున్నారు. కొండపోరంబోకు భూములు, పేదలకు ఇళ్ల కోసం వేసిన లేఅవుట్లను ఆనుకొని గ్రావెల్ దందా సాగిస్తున్నారు. అధికారంలో కూటమి నేతలు, ప్రతిపక్షంలో వున్న వైసీపీ నేతలు ఒక్కటైపోయి ప్రకృతి వనరులను దోచుకుంటున్నారు.

మండలంలో గంగవరం, నంగినారపాడు, పైడివాడ, పైడివాడఅగ్రహారం, అసకపల్లి, గాలిభీతమవరం, గొల్లలపాలెంలో వీఎంఆర్‌డీఏ అభివృద్ధి చేసిన లే-అవుట్లకు అనుకొని కొండలు, గుట్టలు, ప్రభుత్వ భూముల్లో ఇష్టారాజ్యంగా గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నారు. రాత్రి పది గంటల తరువాత ఎక్స్‌కవేటర్ల రాక మొదలవుతుంది. తొలుత పెద్ద మొత్తంతో గ్రావెల్ తవ్వుతారు. అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో టిప్పర్లు, లారీలు ఆయా ప్రదేశాలకు క్యూ కడతాయి. అప్పటికే తవ్విన గ్రావెల్‌ను ఈ వాహనాల్లోకి శరవేగంగా లోడింగ్ చేస్తారు. తెల్లవారుజామున ఐదు గంటల వరకు గ్రావెల్ తరలిస్తుంటారు. వాస్తవంగా ఇక్కడ గ్రావెల్ త్వకాలకు మైనింగ్ శాఖ ఎవరికీ అనుమతులు ఇవ్వలేదు. అయినపప్పటికీ అధికారులు ఎవరూ ఇటువైపు కన్నెత్తి అయినా చూడరు. అధికారులకు తెలిసే ఇదంతా జరుగుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. 'తిలా పాపం.. తలా పిడికెడు' అన్నట్టుగా గ్రావెల్ దందా మొత్తం చాపకింద నీరులా సాగిపోతున్నది.

ఫిర్యాదు చేసిన వారిపై దాడులు!

గ్రావెల్ అక్రమ తవ్వకాలపై స్థానికులు ఎవరైనా అధికారులకు ఫిర్యాదు చేస్తే.. వారిపై దాడులకు తెగబడుతున్నారు. ప్రభుత్వం సిబ్బందిని కూడా గ్రావెల్ మాఫియా లెక్కచేయడంలేదు. ఇటీవల అర్ధరాత్రి గ్రావెల్ తవ్వకాలు జరుపుతుండగా అధికారులు దాడి చేస్తున్నారన్న సమాచారంతో అక్రమార్కులు పారిపోయే క్రమంలో ఒక గొర్రెల కాపరని ఎక్స్‌కవేటర్‌తో ఢీకొన్నారు. అనంతరం అధికారులు, రాజకీయ నాయకులు మధ్యవర్తిత్వం చేసి పోలీసు కేసు లేకుండా సెటిల్ చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. గతంలో గ్రావెల్ తవ్వకాలను అడ్డుకునేందుకు వెళ్లిన ఒక వీఆర్వోపైకి ఎక్స్‌కవేటర్‌తో దాడికి యత్నించగా, అతను త్రుటిలో తప్పించుకున్నాడు. కానీ ద్విచక్రవాహనం నుజ్జునుజ్జయ్యింది. స్థానిక నాయకులు మధ్యవర్తిత్వం చేసి వీఆర్వోకు కొత్తబైక్ కొనిచ్చి కేసు లేకుండా చేశారు. అధికార, విపక్ష నేతలు ఒక్కటై గ్రావెల్ దందా సాగిస్తుండడంతో అధికారులు పట్టించుకోవడంలేదు.గ్రావెల్ వాహనాలతో బీటీ రోడ్లు ధ్వంసమండలంలోని గంగవరం, నంగినారపాడు గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాల కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రతిఫలంగా వీఎంఆర్‌డీఏ అధికారులు కొన్ని ప్లాట్లు ఇచ్చారు. ఈ లేఅవుట్లలో తొలుత గ్రావెల్ రోడ్లు, అనంతరం బీటీ రోడ్లు వేశారు. గ్రావెల్ తరలించే వాహనాలు ఈ రోడ్ల మీదుగా వెళుతుండడంతో ఛిద్రమవుతున్నాయి. వీఎంఆర్‌డీఏ అధికారులు సైతం పట్టించుకోవడంలేదు.

## విద్యార్థులకు ప్రయోజనకరంగా శ్రీగిర చిన్మయ బాలవిహార్ శిక్షణ తరగతులు



**నమస్తే హైదరాబాద్ :**సంస్కృత శ్లోకాలతో పాటు తెలుగు పద్యాలను కంఠస్థం చేయడం ద్వారా విద్యార్థులలో ధారణ శక్తి మరింత ఇనుమడిస్తుందని చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య పేర్కొన్నారు.


ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం.. చిన్మయ మిషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న బాల విహార్ శిక్షణా తరగతులలో భాగంగా ఆదివారం ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తెలుగు పద్యాలతో పాటు సంస్కృత శ్లోకాలను నేర్చుకోవడం ద్వారా విద్యార్థులలో ధారణా శక్తి వృద్ధి చెందుతుందని వివరించారు. బాల విహార్ శిక్షణా తరగతుల వల్ల విద్యార్థులలో బహుముఖ సంస్కారాలు నైపుణ్యాలు మరింత వృద్ధి చెందుతాయని పవిత్ర చైతన్య వెల్లడించారు. ప్రతి ఆదివారం క్రొత్త విషయాలను విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందని తెలిపారు.

విద్యార్థులలో నిబిడీకృతమై ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీసే విధంగా శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులు.. చిన్మయ మిషన్ ప్రతినిధులు చేస్తున్న కృషిని విద్యార్థులతో పాటు వారి

తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవనంలో జరిగిన శిక్షణ తరగతులను శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి.. ధర్మకర్తల మండలి ప్రతినిధులు .. చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య పర్యవేక్షించారు.

## ఆలోచనలను సంస్థలుగా తీర్చిదిద్దిన వ్యక్తి రామోజీరావు: ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్



**నమస్తే హైదరాబాద్ :** రామోజీరావు ఓ కుగ్రామం నుంచి వచ్చి ఎంతో గొప్ప స్థాయికి ఎదిగారని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ కొనిడాయారు. రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు పేరిట ఏర్పాటు చేసిన రామోజీ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాధాకృష్ణన్ ప్రసంగించారు. సిబ్బందిలో రామోజీరావు బృంద స్ఫూర్తిని నింపేవారుని అన్నారు. ఆలోచనలను సంస్థలుగా తీర్చిదిద్దిన వ్యక్తి రామోజీరావుని కొనిడాయారు. దేశంలో ఎక్కడ విపత్తు వచ్చినా స్పందించేవారని, ఆయన దానం చేస్తూ ప్రజలనూ భాగస్వాములను చేసే వారని గుర్తు చేశారు. సమాజానికి స్ఫూర్తిగా నిలవడమే ఓ గొప్ప విజయమని అన్నారు. స్క్రిప్ట్‌తో వస్తే ఫస్ట్ ప్రింట్‌తో వెళ్లేలా రామోజీఫిల్మ్‌సిటీని తీర్చిదిద్దారని కొనియాడారు.రామోజీ అవార్డులు చరిత్ర సృష్టించబోతున్నాయి: రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డు విజేతలకు తన అభినందనలు తెలిపారు. రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డులు చరిత్ర సృష్టించబోతున్నాయని ఉపరాష్ట్రపతి వెల్లడించారు. తప్పుడు సమాచారం సమాజానికి ఇప్పుడు సవాలుగా మారిందన్న ఫేక్ వార్తలు త్వరగా ప్రపంచాన్ని చుట్టేస్తున్నాయని అన్నారు. మీడియా సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రజాఉద్యమాలను నిర్మించాలని తెలిపారు. ఏఐ యుగంలో ఫేక్ న్యూస్‌ను కనిపెట్టడం సవాలుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని, సమస్యల పరిష్కారం కోసం సీఎంలు ముందుకు వస్తే సహకరిస్తామని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల సమస్యలు కుటుంబంలోని సమస్యల్లాంటివేనని, కలసి కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. "సిబ్బందిలో రామోజీరావు బృంద స్ఫూర్తిని నింపేవారు. రామోజీ ఓ కుగ్రామం నుంచి వచ్చి ఎంతో గొప్పస్థాయికి చేరారు. ఆలోచనలను సంస్థలుగా తీర్చిదిద్దిన వ్యక్తి రామోజీరావు. దేశంలో ఎక్కడ విపత్తు వచ్చినా రామోజీరావు స్పందించేవారు. రామోజీరావు దానం చేస్తూ ప్రజలనూ భాగస్వాములను చేసేవారు. సమాజానికి స్ఫూర్తిగా నిలవడమే ఓ గొప్ప విజయం. స్క్రిప్టుతో వస్తే ఫస్ట్ ప్రింట్‌తో వెళ్లేలా ఆర్ఎఫ్‌సీని రామోజీ తీర్చిదిద్దారు. రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డులు చరిత్ర సృష్టించబోతున్నాయి."



## ఆరిలోవ లోని ఐ బొమ్మ రవి ఇల్లు

**నమస్తే హైదరాబాద్ :** కొత్త సినిమాల పైరసీ కేసులో హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అరెస్టు చేసిన ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి స్వస్థలం విశాఖ. అతడి అరెస్టు నేపథ్యంలో అక్కడి పోలీసులు నగరానికి వచ్చి సోదాలు చేశారని పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే నగర పోలీసులు దానిని ఖండిస్తున్నారు.ఎదగదిలికి చెందిన రవి ఎంవీపీకాలనీలోని శాంత ఇంజనీరింగ్ కాలేజీలో ఇంటర్ వరకు చదువుకున్నాడు. రవి తండ్రి ఇమంది చిన్నఅప్పారావు బీఎస్ఎన్ఎల్‌లో పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. రవి తల్లి సుమారు 20 ఏళ్ల కిందటే ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగిరాలేదు. ఇంటర్ తర్వాత రవి ముంబయి వెళ్లి ఇంజనీరింగ్ పూర్తిచేశాడు. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా కొంతకాలం పనిచేసి విదేశాలకు వెళ్లి స్థిరపడ్డాడు. అక్కడే పదేళ్ల కిందట ఒక యువతిని ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు. వారికి ఒక అబ్బాయి కూడా ఉన్నట్టు సమాచారం. భార్యతో విభేదాలు తలెత్తడంతో గత రెండేళ్లుగా ఒంటరిగా జీవిస్తున్నట్టు తెలిసింది. కంప్యూటర్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో పట్టు సాధించి కొత్తసినిమాల సర్వర్లను హ్యాక్‌చేసి ఐబొమ్మ, బప్పం, ఐవిన్ వంటి పేర్లతో వెబ్‌సైట్‌లు రూపొందించి సినిమాలను ఆన్‌లైన్‌లో ఉచితంగా అందుబాటులో ఉంచేవాడు.

# చీర విషయంలో లొల్లి..
## చివరకు ఊహించని ఘోరం..




**నమస్తే హైదరాబాద్ :** గుజరాత్‌లోని భావ్‌నగర్ నగరంలో ఒక హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. పెళ్లి వేడుకకు కొద్ది గంటల ముందు వధువును కాబోయే భర్తే దారుణంగా హత్య చేశాడు. పెళ్లికి కట్టుకునే చీర, దానికి సంబంధించిన డబ్బు విషయంలో జరిగిన చిన్న వివాదం ఈ ఘోరానికి దారితీసింది. సోని హిమ్మత్ రాథోడ్ %-% సాజన్ బరైయా గత ఒకటిన్నర సంవత్సరాలుగా కలిసి జీవిస్తున్నారు. ఇటీవలే వివాహం చేసుకోవాలని ఈ జంట నిర్ణయించుకుంది. ఇప్పటికే పెళ్లి పనులు అన్ని అయిపోగా.. శనివారం జరగాల్సిన పెళ్లి కాస్త విషాదంగా ముగిసింది.పెళ్లికి కొన్ని గంటల ముందు ఇంట్లో సోని, సాజన్‌ల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. వీరిద్దరి మధ్య గొడవకు చీర ఖర్చు, డబ్బు వ్యవహారమే కారణమని పోలీసులు తెలిపారు. కోపంతో అదుపు తప్పిన సాజన్, సోనిపై దాడికి దిగాడు. ఇనుప రాడ్‌తో ఆమెను తీవ్రంగా కొట్టాడు. అంతటితో ఆగకుండా ఆమె తలను బలంగా గోడకు మోదాడు. ఈ దాడిలో సోని అక్కడికక్కడే మరణించింది. సోని చనిపోయిందని నిర్ధారించుకున్న నిందితుడు సాజన్ వెంటనే అక్కడి నుంచి పారిపోయాడు.

పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సోని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పంపారు. నిందితుడు సాజన్ పెళ్లి రోజున ఉదయం పొరుగువారితో కూడా గొడవపడినట్లు ఫిర్యాదులు అందాయని పోలీసులు తెలిపారు. రెండు కుటుంబాలు ఒప్పుకోకపోయినా ఈ జంట కలిసి జీవిస్తున్నట్లు డీఎస్పీ సింఘాల్ తెలిపారు. ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తున్నామని.. అతి త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రేమించి, అన్ని అడ్డంకులను దాటి కలిసి జీవించిన ఈ జంట.. పెళ్లి వేళ ఒక చిన్న గొడవ కారణంగా విడిపోవడం స్థానికంగా విషాదాన్ని నింపింది.

# పారిశుధ్య కార్మికుల సమ్మెబాట



**నమస్తే హైదరాబాద్ :** గజపతినగరం,నవంబరు 16 : గత రెండు రోజులుగా పారిశుధ్య కార్మికులు సమ్మె బాట పట్టారు. దీంతో పంచాయతీల్లో చెత్త పేరుకుపోతుంది. గజపతినగరం, పురిటి పెంట గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహి స్తున్న పారిశుధ్య కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు అందకపోవడంతో సీఐటీయూ ఆధ్వర్యంలో వారు సమ్మె చేస్తున్నారు. రెండు రోజులుగా విధులకు హాజరుకాకపోవడంతో పారిశుధ్య పనులు జరగడం లేదు. దీంతో పలు రోడ్లపై చెత్త నిల్వలు పేరుకుపోయాయి. డ్రైనేజీలు మురుగుతో నిండిపోతున్నాయి. దోమలు స్వైర విహారం చేస్తుండడంతో ఎటువంటి రోగాలబారిన పడాల్సి వస్తుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ పాలకులు, అధికారు లు స్పందించి పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్క రించాలని రెండు పంచాయతీల ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఈవోపీఆర్‌డీ జనార్దనరావును వివరణ కోరగా.. జీతాలకు సంబంధించి బిల్లు పెట్టామని, సోమవారం నుంచి విధులకు హాజరుకావాలని కార్మికులకు సూచించామని తెలిపారు.

# బీహార్ రాజకీయాల్లో షాక్!

**నమస్తే హైదరాబాద్ :** బీహార్ రాజకీయాలు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత మరింత ఉత్కంఠకరంగా మారాయి. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబం నుంచి బయటపడిన తేజ్ ప్రతాప్ యాదవ్ స్వయంగా ఒక పార్టీని స్థాపించి, దానికి జనశక్తి జనతాదళ్ అనే పేరు పెట్టారు.తాజా ఎన్నికల్లో ఈ పార్టీ 22 మంది అభ్యర్థులను బరిలోకి దింపింది. ఫలితాల తర్వాత ఆదివారం తేజ్ ప్రతాప్ యాదవ్ నివాసంలో సమీక్షా సమావేశం జరిగింది. ఇందులో పోటీ చేసిన అభ్యర్థులు తమ ఓటమిపై అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశం అనంతరం, జనశక్తి జనతాదళ్ ఎన్డీఏకు నైతిక మద్దతు ఇవ్వాలని నిర్ణయించిందని జేడీ జేడీ జాతీయ అధికార ప్రతినిధి ప్రేమ్ యాదవ్ వెల్లడించారు.ఈ సందర్భంలో, తేజ్ ప్రతాప్ యాదవ్ తన కుటుంబ కలహాలపై మొదటిసారిగా స్పందించారు. సోదరి రోహిణి ఆచార్య పై జరిగిన అవమానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భరించలేనని ఆయన చెప్పారు. తన కుటుంబంపై దాడి చేసే వారిని బీహార్ ప్రజలు క్షమించరని హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ, "నా సోదరి రోహిణిపై చెప్పు ఎత్తిన వార్త విన్నప్పటి నుంచి నా గుండెలో బాధ నిప్పులా మారిపోయింది. ప్రజల మనోభావాలు గాయపడినప్పుడు, తెలివితేటలపై ఉన్న దుమ్ము ఎగిరిపోతుంది. ఈ కొద్దిమంది ముఖాలు తేజస్వి తెలివితేటలను కూడా కప్పేశాయి" అని చెప్పారు.తత్పరంగా, తేజ్ తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్ వద్ద అనుమతిని కోరారు. "ఈ అన్యాయ పరిణామాలు భయంకరంగా ఉన్నాయి. గౌరవనీయులైన ఆర్జేడీ జాతీయ అధ్యక్షుడు, నా తండ్రి, నా రాజకీయ గురువైన లాలూ ప్రసాద్ జీకి విన్నపం %-% ఒక సిగ్నల్ ఇచ్చి చెప్పండి. తల ఊపితే చాలు. ఈ జైచంద్‌లకు బీహార్ ప్రజలు సమాధి కట్టేస్తారు. ఇది ఒక పార్టీ గురించి కాదు, ఇది కుటుంబ గౌరవం, కుమార్తె గౌరవం, బీహార్ ఆత్మగౌరవం గురించి" అని అన్నారు.అయితే, తేజ్ ప్రతాప్ ఎన్నికల్లో విజయం సాధించలేకపోయారు. జనశక్తి జనతాదళ్ బరిలోకి నెట్టిన 22 అభ్యర్థులందరూ తమ డిపాజిట్లను కోల్పోయారు. తేజ్ ప్రతాప్ తన సొంత స్థానంలో కూడా విజయం పొందలేక, మహువా నుండి పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు. ఆయన లోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జెపి) అభ్యర్థి సంజయ్ కుమార్ సింగ్ చేతిలో 51,938 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

# 2026 ఫిబ్రవరి నెలకు సంబంధించిన శ్రీవారి దర్శన, సేవల కోటాను ప్రకటించిన టీటీడీ

**నమస్తే హైదరాబాద్ :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని 2026 ఫిబ్రవరి నెలలో దర్శించుకోవాలని భావిస్తున్న భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి నెలకు సంబంధించిన వివిధ రకాల దర్శన టికెట్లు, ఆర్జిత సేవలు, గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేసే తేదీల షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించింది. భక్తులు ఈ తేదీలను గమనించి, తమ ప్రణాళికకు అనుగుణంగా టికెట్లను బుక్ చేసుకోవాలని సూచించింది. ఈ ప్రక్రియ మొత్తం నవంబర్ 18న ప్రారంభం కానుంది.తిరుమల శ్రీవారికి నిర్వహించే సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన వంటి ఆర్జిత సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన ఉంటుంది. ఈ సేవా టికెట్లను టీటీడీ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో కేటాయిస్తుంది. ఫిబ్రవరి నెలకు సంబంధించిన ఈ సేవల కోటా కోసం నవంబర్ 18వ తేదీ ఉదయం 10 గంటల నుంచి భక్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ నమోదు ప్రక్రియ నవంబర్ 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. ఎలక్ట్రానిక్ డిప్‌లో టికెట్లు పొందిన భక్తులు నవంబర్ 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు రుసుము చెల్లించి, టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.నవంబర్ 21వ తేదీ ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవం టికెట్లను టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటికి సంబంధించిన దర్శన స్లాట్ల కోటాను అందుబాటులో ఉంచుతుంది.ఇక నవంబర్ 24వ తేదీన పలు ముఖ్యమైన దర్శన టోకెన్లను విడుదల చేయనున్నారు. ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను, ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారి కోసం ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను విడుదల చేయనున్నట్లు



టీటీడీ తెలిపింది.భక్తులు అత్యధికంగా ఎదురుచూసే రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను నవంబర్ 25వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. దర్శన టికెట్లతో పాటు వసతి సౌకర్యం కూడా ముఖ్యమే కాబట్టి, తిరుమల మరియు తిరుపతిలో గదుల కేటాయింపునకు సంబంధించిన ఆన్‌లైన్ కోటాను కూడా నవంబర్ 25న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నట్లు టీటీడీ తన ప్రకటనలో స్పష్టం చేసింది.భక్తులు శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్లు, గదుల బుకింగ్ కోసం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ https://ttdevasthanams.ap.gov.in ను మాత్రమే సంప్రదించాలని, నకిలీ వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

# ఏపీని పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడంలో చంద్రబాబు, లోకేష్ కృషి అద్వితీయమన్న రాము



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషి, వ్యూహాత్మక పనితీరు అద్వితీయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రశంసించారు. వారి అవిశ్రాంత శ్రమ వల్లే రాష్ట్రానికి పెట్టుబడుల వర్షం కురుస్తోందని ఆయన అన్నారు. చంద్రబాబు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అయితే, లోకేశ్ 'మ్యాన్ ఆఫ్ యాక్షన్' అని రాము అభివర్ణించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.విశాఖపట్నంలో నిన్న ముగిసిన సీఐఐ భాగస్వామ్య సదస్సు చారిత్రాత్మక విజయం సాధించిందని రాము కొనియాడారు. "సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పడుతున్న కష్టం ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోంది. దేశ, విదేశాల నుంచి ఎందరో పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. వేల మందిని సమన్వయపరిచి ఇంత పెద్ద సదస్సును విజయవంతం చేయడం అసాధారణ విషయం. గత ప్రభుత్వ హయాంలో పెట్టుబడుల సదస్సులో భోజనాల కోసం కొట్టుకున్న దుస్థితిని చూశాం. కానీ ఇప్పుడు, కేవలం రెండు రోజుల్లో రూ.13,25,716 కోట్ల విలువైన 613 ఒప్పందాలు కుదిరాయి. దీని ద్వారా 16,13,188 ఉద్యోగాలు రానున్నాయి. ఇది చంద్రబాబు, లోకేశ్ నాయకత్వ పటిమకు, వారి విజన్‌కు నిదర్శనం" అని ఆయన వివరించారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వ విధ్వంసకర విధానాల కారణంగా రాష్ట్రం విడిచి వెళ్ళిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, ఏబీసీ వంటి ప్రఖ్యాత కంపెనీలు సైతం ఇప్పుడు తిరిగి వస్తున్నాయని రాము తెలిపారు. చంద్రబాబు అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు, లోకేశ్ అమలు చేస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలకు ఆకర్షితులై ఆ కంపెనీలు మళ్ళీ ఏపీ వైపు చూస్తున్నాయి. ఇతర రాష్ట్రాలు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అంటుంటే, మనం ఒక అడుగు ముందుకేసి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో అనుమతులను వేగవంతం చేస్తున్నాం. స్పష్టమైన పాలసీలు, సింగిల్ విండో విధానం పరిశ్రమలను ఆకర్షించడానికి ప్రధాన కారణాలు అని ఆయన పేర్కొన్నారు.నాడు జీనోమ్ వ్యాలీ, మైక్రోస్టాఫ్ వంటి టెక్ దిగ్గజాలను హైదరాబాద్ కు తీసుకొచ్చి అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుంచిన వ్యక్తి చంద్రబాబు. ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా %జ××% భాగస్వామ్య సదస్సు నిలిచింది. ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటం మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించింది. పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారు. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారు. ప్రతి రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ను అనుసరిస్తుంటే ఆంధ్రప్రదేశ్ అందుకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుండడంతో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కట్టాయి" అని వివరించారు.పెట్టుబడుల వికేంద్రీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర అనే తేడా లేకుండా మూడు ప్రాంతాలకూ సమానంగా పరిశ్రమలు వచ్చేలా మంత్రి లోకేశ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అన్నారు. "గతంలో హైదరాబాద్‌కు జీనోమ్ వ్యాలీ, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజాలను తీసుకొచ్చి ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధిలో నిలిపిన ఘనత చంద్రబాబుది. ఇప్పుడు నవ్యాంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ మ్యాప్‌లో నిలబెడుతున్నారు. కేవలం 17 నెలల కాలంలోనే 20కి పైగా పారిశ్రామిక విధానాలు తీసుకువచ్చారు. పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తున్నారు అని తెలిపారు.చంద్రబాబు దూరదృష్టి వల్ల కలిగిన ఫలాలను తనలాంటి ఎందరో అనుభవిస్తున్నారని రాము వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. "ఆయన ఆలోచనల వల్ల నేను, నా పిల్లల తరంతో పాటు లక్షలాది మంది ప్రయోజనం పొందారు. ఇప్పుడు మంత్రి లోకేశ్ కూడా మమ్మల్ని 'మిస్సైల్స్'లా పనిచేయాలంటూ నిత్యం ప్రోత్సహిస్తున్నారు. వారిద్దరి మార్గనిర్దేశంలో నడుచుకుంటూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తాం" అని వెనిగండ్ల రాము స్పష్టం చేశారు.

# విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారి 65 విస్తరణ,,,సీఎం వద్దకు వ్యవహారం

కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఏపీలో పలు మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం వేగం పుంజుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారి విస్తరణ పనులు కూడా చేపట్టాలని నిర్ణయించారు. అయితే విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారి -65 డీపీఆర్ గురించి ప్రస్తుతం అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారి విస్తరణ కోసం కన్సల్టెన్సీ సంస్థ సమగ్ర ప్రాజెక్టు నివేదిక ( డీపీఆర్) తయారు చేసింది. అయితే ఈ డీపీఆర్ మీద అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క ఫ్లైఓవర్, అండర్‌పాస్ లేకుండానే విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారి డీపీఆర్ తయారు చేశారనే విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ వ్యవహారం సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్లింది.

విజయవాడలోని బెంజ్ సర్కిల్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు మొదలయ్యే చినఓగిరాల వరకూ జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నారు. అయితే ఈ ప్రాంతంలో ఒక్క ఫ్లైఓవర్, అండర్‌పాస్ కూడా లేకుండా డీపీఆర్ తయారు చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన స్టేక్ హోల్డర్స్ సమావేశంలోనూ ప్రజా ప్రతినిధులు దీనిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే వ్యవహారం కాస్తా సీఎం చంద్రబాబు వద్దకు చేరింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కృష్ణబాబుతో.. జాతీయ రహదారి ప్రాధికార సంస్థ అధికారులు, మెట్రో అధికారులు ఇటీవల సమావేశమయ్యారు. డీపీఆర్ మీద వస్తున్న అసంతృప్తిని వివరించారు. అలాగే జాతీయ రహదారి విస్తరణ జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యల గురించి వివరించారు. ట్రాఫిక్ సమస్యల నేపథ్యంలో..



వాటిని పరిష్కరించేందుకు బెంజ్ సర్కిల్ నుంచి అన్ని కూడళ్లను అనుసంధానం చేసేలా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ (ఎలివేటెడ్ కారిడార్) నిర్మాణం చేపట్టాలని.. లేదంటే అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు నిర్మించాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు కోరినట్లు ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కృష్ణబాబుకు వివరించారు. ఈ అంశాన్ని కృష్ణబాబు సీఎం చంద్రబాబు వద్దకు తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారి డీపీఆర్‌లో మార్పులు చేస్తారనే వార్తలు వస్తున్నాయి . అయితే డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ వైపు మొగ్గు చూపుతారా లేదా.. ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తారా అనేది ఆసక్తికరంగా మారింది.

# సినిమా




## రీతూ చౌదరీ కామెంట్స్..

బిగ్ బాస్ సీజన్ 9.. మరో నాలుగు వారాల్లో పూర్తి కానుంది. ఇప్పుడు టైటిల్ విన్నర్ రేసులో తనూజ దూసుకుపోతుంది. ఆ తర్వాత సుమన్ శెట్టి, భరణి, ఇమ్మాన్యుయేల్, కళ్యాణ్, డీమాన్, రీతూ ఉండగా.. తన ఆట తీరు, ప్రవర్తనతో నెగిటివిటీని మూటగట్టుకుంటుంది దివ్య నిఖిత. నిజానికి ఈ వారం ఆమెకు తక్కువ ఓటింగ్ రాగా.. నిఖిల్, గౌరవ్ ఇద్దరినీ ఎలిమినేట్ చేశారు. ఇక ఇందులో రీతూ చౌదరి గురించి జనాలకు ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటికే బుల్లితెరపై చాలా పాపులర్. షోలు, వివాదాలతో నిత్యం వార్తలలో నిలిచింది. ఇప్పుడు బిగ్ బాస్ షోలో తన ఆట తీరుతో నెట్టుకోస్తుంది. ఇదెలా ఉంటే.. తాజాగా ఆదివారం నాటి ఎపిసోడ్ లో రీతూ చౌదరీ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి.

ఆదివారం నాటి ఎపిసోడ్ లో ఎప్పటిలాగే మాస్ అండ్ స్టైలిష్ లుక్ లో ఎంట్రీ ఇచ్చారు నాగార్జున. ఈసారి నాగ్ తోపాటు స్టేజ్ పైకి నాగ చైతన్య సైతం వచ్చి సందడి చేశారు. ఈ క్రమంలోనే "నాకు యాక్టింగ్‌తో పాటు రేసింగ్ అంటే బాగా ఇష్టమని మీకు తెలుసు. నాలుగేళ్ల క్రితం ఇండియన్ రేసింగ్ లీగ్ అని ఓ ఫెస్టివల్ స్టార్ట్ అయ్యింది. అందులో హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ టీమ్‌కి నేనే ఓనర్‌ను నేను" అంటూ నాగచైతన్య చెప్పడంతో నాగార్జున రియాక్ట్ అయ్యారు. నాకు తెలియకుండా ఎప్పుడు చేశావని అడగ్గా.. చేశానులే అని అన్నాడు చైతూ. ఇక తర్వాత హౌస్మేట్స్ అందరికీ పరిచయం చేశారు.

చైతూను చూడగానే రీతూ మాట్లాడుతూ.. "మీరంటే పిచ్చి నాకు " అని చెప్పింది. ఆ తర్వాత నాగార్జున మాట్లాడుతూ.. నేనంటే ఇష్టమని అన్నావు గా అని అనడంతో.. ఎప్పటికీ మీరు మీరే సార్ అని చెప్పింది. చైతూలో నీకు బాగా నచ్చిన విషయం ఏంటో చెప్పమని నాగ్ అడగ్గా.. చైతూ సార్ కాళ్లు ఉంటాయ్ సార్.. ఎంత తెల్లగా ఉంటాయో.. శిల్పాన్ని చెక్కినట్లుగా ఉంటారు అని రీతూ చెప్పడంతో.. ఆ శిల్పాన్ని చెక్కింది నేనే అంటూ పంచ్ వేశారు నాగ్.

ఆ తర్వాత నాగ్ మాట్లాడుతూ.. నిన్ను బైక్ మీద తీసుకుని వెళ్తాడని అనడంతో.. వెంటనే నేను వచ్చేస్తాను.. ఆయన కోసం ఎలిమినేట్ అయి ఇంట్లోంచి బయటకు వచ్చేయడానికి సైతం ఓకే అని చెప్పేసింది. దీంతో.. చైతూ మాట్లాడుతూ..నువ్వు గెలిచినా కూడా తర్వాత నిన్ను బైక్ మీద తీసుకెళ్తా అని అనడంతో సంతోషంతో పొంగిపోయింది.






## ఆరోగ్యానికి అమృతం..! లాభాలు తెలిస్తే..

మొలలు, వీటినే హెమోరాయిడ్స్ అని కూడా అంటారు. ఇవి మలద్వారం, పురీషనాళం లోపల వాపు, నొప్పి, రక్తస్రావం కలిగించే సిరలు. ఈ సమస్య ఉన్నవారు చాలా ఇబ్బందిపడుతుంటారు. కూర్చోవడం, నడవడం, చివరికి మలవిసర్జన చేయడం కూడా కష్టంగా మారుతుంది. అయితే, శుభవార్త ఏమిటంటే, మనకు ప్రకృతి ప్రసాదించిన ముల్లంగి ఈ సమస్యకు ఒక సహజ పరిష్కారం.మొలల సమస్యతో బాధపడేవారికి ముల్లంగి ఒక వరం లాంటిది. దీనిని సరైన పద్ధతిలో ఉపయోగించడం ద్వారా మొలల వల్ల కలిగే బాధల నుండి సహజంగా ఉపశమనం పొందవచ్చు. ముల్లంగిలోని గుణాలు మొలల వల్ల కలిగే వాపు, నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తద్వారా మలబద్ధకం, మొలల సమస్యలు రాకుండా చూస్తుంది. ప్రతిరోజూ ఉదయం పరగడుపున ఒక గ్లాసు ముల్లంగి రసం తాగడం వల్ల మొలల సమస్య తగ్గుతుంది. ముల్లంగిని సన్నగా తురిమి, పెరుగు, నిమ్మరసం, కొత్తిమీరతో కలిపి తీసుకోవచ్చు.

ముల్లంగిలో అధిక మొత్తంలో పీచుపదార్థం ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. మలం సులభంగా కదిలేలా చేస్తుంది. తద్వారా మొలలపై ఒత్తిడి తగ్గుతుంది. దీనిలో నీటి శాతం అధికంగా ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. ముల్లంగిలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.ముల్లంగి రసం రక్తస్రావాన్ని ఆపడానికి సహాయపడుతుంది. అయితే, సరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులు చేసుకోవడం కూడా చాలా ముఖ్యం. ముల్లంగితో కూర, పచ్చడి వంటివి తయారుచేసుకొని ఆహారంలో భాగంగా చేసుకోవచ్చు. అంతే కాకుండా వీటిని మెత్తగా పేస్ట్ చేసి, మొలలపై రాయడం వలన నొప్పి , వాపు తగ్గుతాయి.



## ఇది మామూలు ఆకు కాదు..

బొప్పాయి పండు మాత్రమే కాదు.. దాని ఆకులు కూడా లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ముఖ్యంగా విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉండే బొప్పాయి ఆకులను శతాబ్దాలుగా ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తున్నారు. డెంగ్యూ, చికున్‌గున్యా వంటి సమయాల్లో ఇవి ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడంలో కీలకపాత్ర పోషిస్తాయని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి.డెంగ్యూకి తక్షణ ఉపశమనం

బొప్పాయి ఆకుల యొక్క అతి ముఖ్యమైన పని ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడం. డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి వైరల్ ఇన్ఫెక్షన్ల సమయంలో బొప్పాయి ఆకుల రసం తక్షణ ఉపశమనాన్ని ఇస్తుంది. %దీవీజ% కాంప్లిమెంటరీ మెడిసిన్ అండ్ థెరపీస్‌లో ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం, బొప్పాయి ఆకుల రసం డెంగ్యూ రోగులలో ప్లేట్‌లెట్ కౌంట్‌ను గణనీయంగా పెంచుతుంది. బొప్పాయి ఆకుల్లోని సమ్మేళనాలు ఎముక మజ్జను ప్రేరేపించి, ఎక్కువ ప్లేట్‌లెట్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడతాయి.

రోగనిరోధక శక్తి, జీర్ణక్రియకు మద్దతు

బొప్పాయి ఆకులు మొత్తం ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి:రోగనిరోధకత: వీటిలో విటమిన్లు %ూా, జ, జు% పుష్కలంగా ఉండటం వలన రోగనిరోధక శక్తి బలోపేతమవుతుంది.

జీర్ణక్రియ మెరుగు: పపైన్, కైమోపాపైన్ వంటి శక్తివంతమైన ఎంజైమ్‌లు ఉండటం వలన ప్రోటీన్లను విచ్ఛిన్నం చేసి, జీర్ణక్రియ సాఫీగా జరగడానికి సహాయపడతాయి. మలబద్ధకం, ఉబ్బరం మరియు యాసిడ్ రిఫ్లక్స్‌ను తగ్గిస్తాయి.

కాలేయ రక్షణ: ఈ ఆకులలోని యాంటీఆక్సిడెంట్లు కాలేయ పనితీరుకు మద్దతు ఇస్తాయి. శరీరం నుండి విషాన్ని తొలగిస్తాయి. కొవ్వు కాలేయం వల్ల కలిగే నష్టం నుండి రక్షణ కల్పిస్తాయి.

గుండె ఆరోగ్యం, మధుమేహ నియంత్రణ

బొప్పాయి ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీవనశైలికి సంబంధించిన వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

రక్తంలో చక్కెర: ఇవి ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటాయి.

గుండె ఆరోగ్యం: వీటిలోని ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన రక్తపోటు స్థాయిలకు మద్దతు ఇవ్వడం ద్వారా గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తాయి.

చర్మం, జుట్టు, వాపు తగ్గింపు

బొప్పాయి ఆకుల్లోని సహజసిద్ధమైన లక్షణాలు శారీరక సౌందర్యానికి కూడా మేలు చేస్తాయి.

చర్మం %-% జుట్టు: వీటిలోని యాంటీమైక్రోబయల్ సమ్మేళనాలు మొటిమలు, పిగ్మెంటేషన్, తామర చికిత్సకు సహాయపడతాయి. గాయాలు మానడాన్ని ప్రోత్సహిస్తాయి. అలాగే చుండ్రును తగ్గించి, జుట్టు మూలాలను బలోపేతం చేసి ఆరోగ్యకరమైన పెరుగుదలను ప్రోత్సహిస్తాయి.

## కోల్‌కతా టెస్ట్ హీరో అసలు కథ ఇదే!

కోల్‌కతా టెస్ట్‌లో సౌతాఫ్రికా చేతిలో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.చిన్న టార్గెట్ కూడా ఛేజ్ చేయలేకపోవడంతో దేశం మొత్తం షాక్‌లో ఉంది. కేవలం రెండున్నర రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో భారత్‌ను ఓడించడంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి.. సౌతాఫ్రికా స్పిన్నర్ సైమన్ హార్మర్. అతను రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి మొత్తం 8 వికెట్లు తీసి భారత బ్యాటింగ్‌ను కూల్చేశాడు. అయితే దాదాపు 10 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్ట్ మ్యాచ్ ఆడిన హార్మర్, ఇక్కడితో ఉన్న తన పాత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నాడు. అతని అంతర్జాతీయ కెరీర్ తిరిగి పుంజుకోవడంలో ముంబైలోని సచిన్ టెండూల్కర్ జిమ్‌ఖానా ముఖ్య పాత్ర పోషించింది. స్పిన్నర్లకు అనుకూలించిన కోల్‌కతా పిచ్‌పై సైమన్ హార్మర్ అద్భుతంగా రాణించాడు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ భారత బ్యాటర్లు అతని ముందు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. మొదటి ఇన్నింగ్స్ లో 15.2 ఓవర్లలో కేవలం 30 పరుగులు ఇచ్చి, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ వికెట్లను తీశాడు.రెండో ఇన్నింగ్స్ లో 14 ఓవర్లలో 20 పరుగులు మాత్రమే ఇచ్చి, ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా మరియు కుల్దీప్ యాదవ్ వంటి ముఖ్యమైన ఆటగాళ్లను అవుట్ చేసి భారత్ ఓటమికి పునాది వేశాడు.

2015లో అంతర్జాతీయ జట్టు నుంచి తొలగింపునకు గురైన తర్వాత సైమన్ హార్మర్ కెరీర్ కష్టాల్లో పడింది. ఆ సమయంలో అతను ఒక కీలక నిర్ణయం తీసుకున్నాడు. సౌతాఫ్రికా నుంచి నేరుగా భారత్‌కు వచ్చి, ముంబైలోని ఎంసీఏ సచిన్ టెండూల్కర్ జిమ్‌ఖానాలో దాదాపు 10 రోజులు గడిపాడు. అక్కడ ఉమేష్ పట్వాల్ అనే కోచ్‌తో కలిసి హార్మర్ తన బౌలింగ్‌పై తీవ్రంగా శ్రమించాడు. ఉమేష్‌ను హార్మర్ తన గురువుగా భావిస్తారు. అంతర్జాతీయ కెరీర్ ఆగిపోయిన తర్వాత బౌలింగ్ పట్టు, రన్-అప్‌తో సహా బౌలింగ్ చేసే విధానాన్ని ఉమేష్ పట్వాల్ పూర్తిగా మార్చేశారు. ముఖ్యంగా బంతిని పట్టుకునేటప్పుడు బొటనవేలు ఉపయోగించని హార్మర్‌కు, దానిని ఉపయోగించడం ఎలాగో నేర్పించారు. ఈ మార్పులన్నీ హార్మర్‌కు బాగా ఉపయోగపడ్డాయి.

ఉమేష్ పట్వాల్ వద్ద శిక్షణ తీసుకుని తన బౌలింగ్‌ను మెరుగుపరుచుకున్న తర్వాత, సైమన్ హార్మర్ 2017లో ఇంగ్లాండ్‌లో కోల్‌పాక్ డీల్ చేసుకున్నాడు. కోల్‌పాక్ డీల్ అంటే, ఆటగాడు తమ అంతర్జాతీయ కెరీర్‌కు కొంతకాలం దూరంగా ఉండి, విదేశీ ఆటగాడిగా కాకుండా దేశీయ ఆటగాడిగా కౌంటీ క్రికెట్‌లో ఆడే అవకాశం. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత, హార్మర్ 2022లో సౌతాఫ్రికా జాతీయ జట్టులోకి తిరిగి అడుగుపెట్టాడు. హార్మర్ ఇప్పటివరకు సౌతాఫ్రికా తరఫున 13 టెస్ట్ మ్యాచ్‌లలో 23.38 సగటుతో 60 వికెట్లు తీశాడు. ఇక భారత్‌పై అయితే కేవలం 3 టెస్టుల్లోనే 18 వికెట్లు పడగొట్టి, భారత్‌పై అత్యధిక వికెట్లు తీసిన సౌతాఫ్రికా స్పిన్నర్‌గా రికార్డు సృష్టించాడు.



## పాక్ టార్గెట్ 137

ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నమెంట్‌లో భారత్, పాకిస్థాన్ మధ్య దోహా వేదికగా ఉత్కంఠభరితమైన పోరు జరుగుతోంది. ఈ పోరులో భారత యువ జట్టు సాధారణ స్కోరుకే పరిమితమైంది.ఈ టోర్నమెంట్‌లో ఇప్పటికే తొలి మ్యాచ్ గెలిచిన ఈ రెండు జట్లు తలపడగా, టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత 19 ఓవర్లలో 136 పరుగులకే ఆలౌట్ అయింది. భారత యువ జట్టులో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మెరుపు ఇన్నింగ్స్ ఆడినా, పాక్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్ ముందు మిగిలిన బ్యాట్స్‌మెన్ తలవంచడంతో భారత్.. పాకిస్థాన్‌కు 137 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించగలిగింది.

ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ మెరుపు ఆరంభాన్ని అందించాడు. సూర్యవంశీ దూకుడుగా ఆడుతున్న సమయంలో సుఫియాన్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు యత్నించి బౌండరీ లైన్ వద్ద ఫైక్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. పాకిస్థాన్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో భారత్ స్కోరు 150 మార్కుకు దిగువకు పడిపోయింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించాలంటే 137 పరుగులు చేయాల్సి ఉంది.

వైభవ్ సూర్యవంశీ ఈ మ్యాచ్‌లో టీమిండియా ఇన్నింగ్స్‌ను దూకుడుగా ప్రారంభించాడు. మ్యాచ్ మొదటి బంతిని బౌండరీకి పంపి తన ఉద్దేశాన్ని చాటాడు. ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడి జట్టుకు వేగవంతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. అయితే, మరో ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య కేవలం 10 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన నమన్ ధీర్ క్రీజులో నిలబడి, వైభవ్ సూర్యవంశీతో కలిసి 49 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. సూర్యవంశీ 45 పరుగులు చేసి అవుట్ కాగా, నమన్ ధీర్ 35 పరుగులు చేసి జట్టుకు అండగా నిలిచాడు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..